prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 1

తెలంగాణ జాతీయ దినపత్రిక
# ప్రజా మంటలు
సంపుటి : 4
సంచిక : 39
పేజీలు - 8
వెల- రూ 5 : 00
prajamantalu.com
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 12, సెప్టెంబర్-2023

## రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు




8లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon, Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

# చంద్రబాబును జైల్లో పెట్టడం సరికాదు

### ఆయన ప్రాణాలకు హాని ఉంది: సిద్దార్థ లూథ్రా



విజయవాడ,సెప్టెంబర్11 : చంద్రబాబుకు ప్రాణహాని ఉందంటూ అడ్వకేట్ సిద్దార్థ్ లూథ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తరపున అవినీతి నిరోధక శాఖ కోర్టులో వాదనలు వినిపించేందుకు వచ్చిన లూథ్రా సంచలన వ్యాఖ్యలు చేశారు. అసలు చంద్రబాబును జైల్లో ఉంచడం సరికాదన్నారు. సిద్దార్థ్ లూథ్రా మీడియాతో నిర్వహించిన చిట్ చాట్‌లో భాగంగా పై వ్యాఖ్యలు చేశారు. నేడు చంద్రబాబు హౌస్ అరెస్ట్ పిటిషన్ పై తమ వాదనలు వినిపిస్తామన్నారు. గతంలో వెస్ట్ బెంగాల్‌కు చెందిన మంత్రుల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తామని వెల్లడించారు. ఇవాళ చంద్రబాబు బెయిల్ పిటిషన్ దాఖలు చేస్తున్నామని సిద్దార్థ్ లూద్రా తెలిపారు.

# అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ

- ఇది కొనసాగాలంటే ప్రజలంతా ఏకం కావాలి
- ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి



వివరాలు 2లో..

# విజయవంతం చేయడంలో సమర్థత





- ముగిసిన జి-20 సమావేశాలు
- మోడీ ప్రతిభకు మరోమారు గుర్తింపు

న్యూఢిల్లీ,సెప్టెంబర్11

రెండ్రోజుల పాటు జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశాలు ఘనంగా ముగిశాయి. భారత ప్రతిష్ట పెంచేలా సమావేశాలు జరిగాయి. ప్రస్తుతం జి20 దేశాలకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్ తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్‌కు అప్పగించింది. ఈ సదస్సులో చర్చించిన అంశాల పురోగతిపై నవంబరు నెలాఖరులో వర్చువల్ సమావేశాలు నిర్వహిద్దామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించారు. సభ్యదేశాలన్నీ ఇందులో పాల్గొనాలని ఆయన ఆకాంక్షిం చారు. రెండ్రోజులపాటు జరిగిన భేటీలో అనేక అంశాలను ప్రస్తావించారు. సదస్సు విజయవంతం కావడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. తన నాయకత్వ లక్షణాన్ని నిరూపించుకుంది. రోషనల్ పద్ధతిలో జి20 అధ్యక్షత బాధ్యతలు బదిలీ అవుతాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి జి20 దేశాలకు బ్రెజిల్ అధ్యక్షత వహించనుంది. అప్పటి వరకు అంటే ఈ ఏడాది నవంబరు వరకే జి20కి ఇండియానే అధ్యక్షత వహిస్తుంది. జి20 శిఖరాగ్ర సదస్సు ముగింపు సందర్భంగా న్యాయదండాన్ని (గావెల్ - చిన్నసుత్తి)ని బ్రెజిల్ అధ్యక్షులు లులా డిసిల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేసి అధ్యక్షత బాధ్యతలు అప్పగించారు. ప్రపంచ ఐక్యత, సమృద్ధి కోసం అంకితభావంతో, దార్శనికతతో బ్రెజిల్ నాయకత్వం వహించగలదన్న విశ్వాసం తమకుందని ఈ సందర్భంగా మోడీ పేర్కొన్నారు.

# డ్రగ్స్ సప్లై కేసులో అనురాధ అరెస్ట్

హైదరాబాద్,సెప్టెంబర్11 : హైదరాబాద్లో పోలీసులు డ్రగ్స్ పై గట్టి నిఘా ఉంచారు. వరుసగా దాడులకు పాల్పడుతూ డ్రగ్స్ విక్రేతలను అదుపులోకి తీసుకుంటున్నారు. తాజాగా మోకిల పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ చేతులు మారుతుండగా కాపుగాచి పోలీసులు నిందితులను పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేందుకు పోలీసులు క్షమిస్తూ ఉన్నారు ఇందుకోసం నెట్వర్క్ లను చేదిస్తూ వస్తున్నారు. తాజాగా మోకిలా పోలీసులతోపాటు రాజేంద్రనగర్ ఎస్వోటీ పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి మరో డ్రగ్ ఫైడ్లింగ్ గ్యాంగ్ పట్టుకున్నారు పోలీసులు. డ్రగ్స్ చేతులు మారుతుందన్న పక్కా సమాచారంతో వలపన్ని ముగ్గురు నిందితలను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుండి 48 గ్రాముల మరొక ఎనిమిది గ్రాముల క్రషింగ్ 51 గ్రాముల కొకైన్ సీజ్ చేశారు. ఈ గ్యాంగ్ లో అనురాధ అనే లేడి కీలకంగా ఉంది. ఈమె భర్త నుండి డైవర్స్ తీసుకున్న అనూరాధ ఒంటరిగా ఉంటోంది. ఈ క్రమంలో రెగ్యులర్ గా గోవా కు వెళ్తూ ఉంటుంది. గోవాలో అనురాధకు జేమ్స్ అనే నైజీరియన్ పరిచయమయ్యాడు. గోవాలో డ్రగ్ ఫేడ్లర్ ఉన్న జేమ్స్ నుండి డ్రగ్స్ కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చింది. రోడ్డు మార్గం గుండా హైదరాబాద్కు డ్రగ్స్ తీసుకొచ్చిన అనురాధ ఇక్కడే కొంతమంది కన్స్యూమర్లకు విక్రయిస్తోంది. గోవా నుండి తీసుకొచ్చిన డ్రగ్స్ ను విక్రయించేందుకు అనురాధకు వరలక్ష్మి టిఫిన్స్ అధినేత ప్రభాకర్ రెడ్డి తో పాటు గుంటూరు కు చెందిన శివ సాయి అనే వ్యక్తి సహకరించారు. గోవాకు నుండి తీసుకువచ్చిన డ్రగ్స్ ను మోకిలా వద్ద ఓఓఆర్అర్ సమీపంలో ప్రభాకర్ రెడ్డికి, శివ సాయి కి అందిస్తున్న సమయంలో ముగ్గుర్నీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి మొబైల్స్ తో పాటు కార్లను సీజ్ చేశారు. గోవాలో జేమ్స్ వద్ద గ్రామ్ పది వేలు చొప్పున డ్రగ్స్ కొనుగోలు చేసిన అనూరాధ నగరానికి తీసుకువచ్చి డిమాండ్ ను బట్టి గ్రాము 20వేల నుండి అధికంగా విక్రయించింది. ప్రభాకర్ రెడ్డి, శివ సాయి వీరు ఇద్దరు ముందు డ్రగ్ కన్స్యూమర్లు ఉన్నారు. ఆనంతరం ఈజీ మనీ కోసం ఈ ముగ్గురు డ్రగ్ ఫెడ్లర్లుగా గా మా రారు. ఈ ఇద్దరు వినియోగదారులకు డ్రగ్స్ సరఫరా చేశారు. నింది తుల మొబైల్ ఫోన్లను సీజ్ చేసిన పోలీసులు అందులో ఉండే డేటాను విశ్లేషిస్తున్నారు. ఆ డేటా ఆధారంగావీరి నెట్వర్క్‌తో పాటు వినియోగ దారులు వివరాలు తెలుసుకో నున్నారు. నేడు ముగ్గుర్నీ రిమాండ్ కు తరలించిన అనంతరం ముగ్గుర్నీ కస్టడీలోకి తీసుకొనున్నారు పోలీసులు. కస్టడీ విచారణలో వీరి నెట్వర్క్ పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయనున్నారు పోలీసులు.

# సుప్రీంకోర్టు న్యాయవాది దారుణ హత్య..



న్యూఢిల్లీ, సెప్టెంబర్11 : సుప్రీంకోర్టు న్యాయవాది దారుణ హత్యకు గురయ్యారు. ఆస్తి వివాదంలో భర్తే మహిళా లాయర్‌ను దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం నిందితుడు వారి బంగ్లాలో 36 గంటలకుపైగా దాక్కున్నాడు. చివరికి పోలీసులు రంగంలోకి దిగడంతో ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. ఉత్తరప్రదేశ్‌లోని నోయిడాకు చెందిన మహిళా లాయర్ రేణు సిన్హా (61) భర్త నితిన్ నాథ్ సిన్హాతో కలిసి నోయిడా సెక్టార్ 30లోని వారి బంగ్లాలో నివాసం ఉంటున్నారు. వీరి కుమారుడు విదేశాల్లో ఉండగా దంపతులిద్దరూ అక్కడే గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. సుప్రీంకోర్టు న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో న్యాయవాది రేణు సిన్హా తాజాగా దారుణ హత్యకు గురయ్యారు. ఆమె మృతదేహం వారి బంగ్లాలోని

వివరాలు 2లో..

# మారుతున్న రాజకీయ పరిస్థితులు చిన్న పార్టీలన్నీ ఒకే తాటిపైకి

### మరో ఐక్య కార్యాచరణతో పోటీకి ప్రయత్నం







తెలంగాణ రాష్టంలో బాహుజనులు, వేణుకాడిన వర్గాల ప్రయోజనాలంటూ ప్రధాన పార్టీలు ఎంతగా ప్రచారం చేసుకొన్నా, వారికి ఎన్నికల్లో వారికి, దామాషా ప్రకారం సీట్లు ఇవ్వడం లేదు. రాజ్యాంగం కల్పపీనచ్చిన రిజర్వేష సీట్లు ఎస్సీలకు 17, ఎస్టీ లకు 12 మాత్రం ఇచ్చి, మిగతావాన్ని అగ్రవర్ణాలకు, పెట్టుబడిదారులకే ఇస్తున్నారనే నిజాన్ని జీర్ణించుకోలేని దాలలిత బహుజన నాయకులు చిన్నపార్టీల అండగా లేదా స్వంత పార్టీల పేర రాబోయే ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఇందులో ప్రధాన పార్టీల అసంతృప్త నేతలు కూడా ఉన్నారు. వీరి ఈ భగీరత ప్రయత్నం ఏ ప్రధాన పార్టీకి లాభం చేస్తుందో కానీ, వీరి ఆకాంక్షలు నెరవేరే దారి కనబడడం లేదు. నిజంగా దళిత, బహుజన, అల్పసంఖ్యాకుల మేలు కోర్ వీరంతా ఎందుకు ఒకే వేదికాగా ఎన్నికల్లో పోటీ చేయడం లేదో వారికే తెలుసు. రాబోయే ఎన్నికల్లో వీరి పాత్ర ఎలా ఉండబోతుందో

ప్రత్యేక కథనం 2 వ పేజీలో.

## ప్రజానాడి




# అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పని చేసిన అధికారులు

- అటవీ అధికార అమరుల ఆశయాలు సజీవంగా ఉండాలి
- రాష్టం ఏర్పాటైన తొలి నాళ్లలోనే సమతుల్య పర్యావరణానికి ప్రణాళిక
- అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్



హైదరాబాద్,సెప్టెంబర్11 : అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరుల ఆశయాలు సజీవంగా ఉండాలంటే.. జంగల్ బచావో-జంగల్ బడావో నినాదాన్ని చిత్తశుద్ధితో అమలు చేసేలా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునిచ్చారు. ఇవాళ అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా సీఎం సందేశం ఇచ్చారు. అడవులు, పర్యావరణం, పచ్చదనం లేని సమాజాన్ని మనం ఊహించలేమన్న ఆయన.. రాష్ట్రం ఏర్పాటైన తొలి నాళ్లలోనే సమతుల్య పర్యావరణం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు

వివరాలు 2లో..

# కౌలురైతులను పట్టించుకోని ప్రభుత్వం

### పంటనష్టం పరిహారం అందని దుస్థితి



నిజామాబాద్,సెప్టెంబర్11 : సొంత భూములు లేక కౌలుపైనే ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులను ప్రభుత్వం గుర్తించడం లేదు. పంటసాగు పెట్టుబడి కోసం ప్రభుత్వం నుంచి సహకారం అందక, పండించిన పంట అధికారికంగా అమ్ముకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎంత కష్టపడినప్పటికీ ఎకరానికి రూ. 10వేల నుంచి 15వేలు కూడా మిగిలే పరిస్థితి లేదు. ఈ వానాకాలం సీజన్‌లో అయినా కౌలు రైతులను గుర్తించి అర్హత కార్డులు ఇచ్చి ప్రభుత్వం బ్యాంకు రుణాలు అందించేలా చూడాలని కౌలు రైతులు కోరుతున్నారు. అమ్ముకోవడానికి సైతం తిప్పలుకౌలు రైతులకు పంట అమ్ముకోవడానికీ తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం ప్రతీ సీజన్‌లో ఏ రైతు ఎంత విస్తీర్ణంలో ఏఏ పంటలు సాగు చేస్తున్నారు. భూ యజమాను లకు మాత్రం ముందుగానే చేతికి అందుతోంది. కష్టపడి పనిచేసే రైతులకు ఎక్కడా సహాయం అందడం లేదు. వ్యవసాయమే తప్ప ఇతర పని చేయలేని కౌలు రైతులు ఏడాదంతా కష్టపడి పండించిన పంట తీసుకున్న అప్పులు, వాటి వడ్డీకే సరిపోతోంది. ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, ఇతర రంగాలకు చెందిన వారికి వ్యవసాయం చేసే ఆసక్తి లేకపోవడంతో పాటు సాగు కష్టాలను ఎదుర్కొనే పరిస్థితులు లేక తమ భూముల ను కౌలుకు ఇచ్చేస్తుంటారు. ప్రభుత్వం ఎకరాకు రూ. 5వేల చొప్పున రెండు విడతలుగా అందిస్తున్న రైతు బంధు సాయం పట్టాదారైన రైతుల ఖాతాల్లోనే జమ అవుతోంది. పంటను సాగు చేసిన కౌలు రైతు పేరు ఎక్కడా లేకుండా పోయింది. ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధులో కౌలు రైతు ఊసే లేకపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. పంటలు సాగు చేసి ఎరువులు, కలుపు తీయాల్సిన పరిస్థితుల్లో పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంకులు సైతం కౌలు రైతులకు రుణాలు ఇవ్వడం లేదు. గతంలో కౌలు రైతులకు రుణ అర్హత కల్గిన కార్డులను జారీ చేసేవారు. తెలంగాణ ప్రభుత్వం కొంత కాలంగా భూములన్నీ ఆన్‌లైన్‌లో నమోదు చేసింది.

మిగతా 2లో..

prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 2



## కౌలురైతులను పట్టించుకోని ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)



కొత్తగా జారీ చేసిన డిజిటల్ పాస్ పుస్తకాల్లో పట్టాదారు పేరు మినహా ఇతర కాలం ఎక్కడా లేదు. దీంతో కౌలు రైతులకు శాశ్వతంగా అడ్డుకట్టపడింది. పెరుగుతున్న పెట్టుబడులురోజురోజుకూ పంట పెట్టుబడులు పెరుగుతున్నాయి. ఒక ఎకరంలో పత్తి పంట వేయాలంటే రూ.20వేలు, వరి పొలానికి రూ. 20నుంచి 25 వేలు, మొక్కజొన్న ఇతర పంటలు సాగు చేయాలంటే రూ. 20వేల వరకు ఖర్చు అవుతోంది. కౌలు డబ్బులు కాకుండా రైతు కుటుంబ సభ్యుల కష్టం పోనూ ఎరువులు, విత్తనాలకు అధికంగా పెట్టుబడి పెట్టాల్సి వస్తోంది. అధికారులు సైతం పట్టా పాసు పుస్తకం ఉన్న రైతుల వివరాలను మాత్రమే ఆన్‌లైన్ చేస్తున్నారు. తమకు రైతు బంధు సాయం ఎక్కడ రాదో అన్న భయంతో పంట సాగు చేయ కుండా పట్టా పాసు పుస్తకం ఉన్న భూ యజమానులు సైతం కౌలు రైతు పంటను తమపేరున నమోదు చేసుకుంటున్నారు. వివరాలు అన్ని భూ యజమాని పేరిట ఉండడంతో కౌలు రైతు పండించిన పంట విక్రయించే సమయానికి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కౌలు రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలు, సీసీఐ కేంద్రాల వద్ద విక్రయించేటప్పుడు భూయజమాని వివరాలు ముందస్తుగా ఉండడంతో వారి ఖాతాల్లో పంట విక్రయానికి సంబంధించి సొమ్ము జమ అవుతోంది. తిరిగి వారి ఖాతాల్లో నుంచి తీసుకోవడానికి నానా అవస్థలు పడాల్సి వస్తోంది. దీంతో కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ ఒకటి

- ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం
- పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకం
- యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుంది
- సౌదీ యువరాజుతో భేటీలో మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్11: భారత్, సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం.. పశ్చిమాసియాతోపాటు ప్రపంచ స్థిరత్వానికి ఎంతో కీలకమని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఇరుదేశాలు కొత్త అంశాలతో తమ సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటున్నాయని చెప్పారు. భారత్‌కు అత్యంత వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా ఒకటని అన్నారు. ఆ దేశ యువరాజు, ప్రధాని మహ్మద్ బిన్ సల్మాన్‌తో భేటీ సందర్భంగా మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలోని హైదరాబాద్? హౌస్?లో మోదీ, మహ్మద్? బిన్? సల్మాన్?లు.. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. ఇరు దేశాల సన్నిహిత భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు అనేక మార్గాలు అన్వేషించామని మోదీ తెలిపారు. మరోవైపు, భారత్?లో పర్యటించడం సంతోషంగా ఉందని సౌదీ యువరాజు మహ్మద్? బిన్? సల్మాన్? తెలిపారు. జీ20 సదస్సును నిర్వహించినందుకు భారత్‌ను అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సు వల్ల యావత్ ప్రపంచం ఎంతో ప్రయోజనం పొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాల గొప్ప భవిష్యత్తు కోసం రెండు దేశాలు కలిసి పనిచేస్తాయని పేర్కొన్నారు. అయితే మోదీతో ద్వైపాక్షిక చర్చలకు ముందు సౌదీ యువరాజుకు రాష్ట్రపతి భవన్ వెలుపల లాంఛనప్రాయ స్వాగతం లభించింది. భారత్‌కు వ్యూహాత్మక భాగస్వాముల్లో సౌదీ అరేబియా కీలక దేశంగా ఉంది. గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న చర్యలతో ఇరుదేశాల సంబంధాలు ఉన్నతస్థాయికి చేరుకున్నాయి. ముఖ్యంగా రక్షణ, భద్రతను మరింత బలోపేతం చేసేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్–సౌదీ వ్యూహాత్మక భాగస్వామ్య మండలిని 2019లో ప్రకటించారు. 2020 డిసెంబర్‌లో అప్పటి భారత చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఎం.ఎ నరవణె కూడా సౌదీ అరేబియాలో తొలిసారి పర్యటించారు. ఆ తర్వాత ఇరుదేశాల సైనిక ఉన్నతాధికారుల మధ్య రాకపోకలు సాగుతున్నాయి.

# ముగిసిన జి-20 సమావేశాలు

- విజయవంతం చేయడంలో సమర్థత
- మోడీ ప్రతిభకు మరోమారు గుర్తింపు

న్యూఢిల్లీ, సెప్టెంబర్11: రెండ్రోజుల పాటు జరిగిన జి20 శిఖరాగ్ర సమావేశాలు ఘనంగా ముగిశాయి. భారత ప్రతిష్ట పెంచేలా సమావేశాలు జరిగాయి. ప్రస్తుతం జి20 దేశాలకు అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్న భారత్ తదుపరి అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్‌కు అప్పగించింది. ఈ సదస్సులో చర్చించిన అంశాల పురోగతిపై నవంబరు నెలాఖరులో వర్చువల్ సమావేశాలు నిర్వహిద్దామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిపాదించారు. సభ్యదేశాలన్నీ ఇందులో పాల్గొనాలని ఆయన ఆకాంక్షించారు. రెండ్రోజులపాటు జరిగిన భేటీలో అనేక అంశాలను ప్రస్తావించారు. సదస్సు విజయవంతం కావడంతో భారత్ ఊపిరి పీల్చుకుంది. తన నాయకత్వ లక్షణాన్ని నిరూపించుకుంది. రోషనల్ పద్ధతిలో జి20 అధ్యక్షత బాధ్యతలు బదిలీ అవుతాయి. ఈ క్రమంలోనే ఈ ఏడాది డిసెంబరు 1 నుంచి జి20 దేశాలకు బ్రెజిల్ అధ్యక్షత వహించనుంది. అప్పటి వరకు అంటే ఈ ఏడాది నవంబరు వరకే జి20కి ఇండియానే అధ్యక్షత వహిస్తుంది. జి20 శిఖరాగ్ర సదస్సు ముగింపు సందర్భంగా న్యాయదండాన్ని (గావెల్ – చిన్నసుత్తి)ని బ్రెజిల్ అధ్యక్షులు లులా డిసిల్లాకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందజేసి అధ్యక్షత బాధ్యతలు అప్పగించారు. ప్రపంచ ఐక్యత, సమృద్ధి కోసం అంకితభావంతో, దార్శనికతతో బ్రెజిల్ నాయకత్వం వహించగలదన్న విశ్వాసం తమకుందని ఈ సందర్భంగా మోడీ పేర్కొన్నారు. తదుపరి జి20 అధ్యక్ష బాధ్యతలను విజయవంతంగా

నిర్వహించేందుకు అవసరమైన అన్ని విధాలుగా బ్రెజిల్‌కు భారత్ సహకారం అందిస్తుందని తెలిపారు. నవంబరు వరకే జి20 అధ్యక్షతను భారత్ నిర్వహిస్తుందని, అంటే ఇంకా రెండున్నర నెలలున్నాయని, సదస్సులో నిర్ణయించిన అంశాల పురోగతిపై వర్చ్యువల్‌గా సమీక్ష నిర్వహించాల్సివుందని మోడీ ప్రతిపాదించారు. ఈ వర్చ్యువల్ సమావేశాలకు సభ్యదేశాలన్నీ హాజరవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి చేకూరాలన్నదే భారత్ ఆకాంక్ష అని ఆయన పేర్కొన్నారు. సామాజిక భద్రత, ద్రవ్య, ఆర్థిక స్థిరత్వం వంటి వాటికి తోడు ఈ దఫా క్రిఎ÷–టో కరెన్సీ కొత్తగా అంశంగా తోడైందని మోడీ అన్నారు.



క్రిఎ÷–టో కరెన్సీని నియంత్రించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలు అవసరమని ఆయన చెప్పారు. జి20 శిఖరాగ్ర సదస్సు విజయవంతానికి సహకరించినందుకు 140 కోట్ల మంది భారతీయులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని మోడీ తెలిపారు. ఐక్యరాజ్యసమితి సహా అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలను తక్షణమే చేపట్టాల్సిన అవసరముందని ప్రధాని మోడీ అన్నారు. ప్రధానంగా ఐరాస భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాల సంఖ్య పెరుగుదలపై దృష్టిసారించాలని ఆయన కోరారు. ఐక్యరాజ్యసమితిలో సభ్యదేశాల సంఖ్య పెరుగుతున్నప్పటికీ భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాల సంఖ్య మారడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 51 దేశాలతో ఐక్యరాజ్యసమితి ఏర్పడిన తొలి రోజుల్లో పరిస్థితులు వేరు అని పేర్కొన్న మోడీ ..ప్రస్తుతం సభ్యదేశాల సంఖ్య 200కు చేరువైన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కాలానికి అనుగుణంగా ఎవరైతే మార్పు చెందరో ..వారు ప్రాముఖ్యాన్ని కోల్పోతారని వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో ఐదు సభ్యదేశాలు అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ మాత్రమే ఉన్నాయి. శాశ్వత సభ్యదేశాలను పెంచాలని భారత్ దీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇకపోతే పలు తీర్మానాలను సదస్సులో ఆమోదించారు. ఆకలిని, పోషకాహార లోపాన్ని పాలద్రోలే విషయంలో దృఢ చిత్తంతో ఉన్నామని జి20 దేశాధినేతలు గొప్పగా ఉద్ఘాటించారు. ఆహారం, ఇంధనం సహా నిత్యావసరాల ధరలు పెరగడంతో ప్రజల జీవన ప్రమాణాలపై ఒత్తిడి ఏర్పడుతోందని అంటూ ప్రపంచ వ్యాప్తంగా అందరికీ ఆహార భద్రత కల్పించేందుకు, పోషకాహారాన్ని అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ మేరకు ఆదివారం ముగిసిన జి20 సదస్సులో ఒక డిక్లరేషన్ ఆమోదించారు. పేదరికం, అసమానతలు, వాతావరణ మార్పులు, ప్రకృతి వైపరీత్యాలు, ఘర్షణలు వంటి పరిణామాలు మహిళలు, చిన్నారులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని డిక్లరేషన్ అభిప్రాయపడింది. 'ఉక్రెయిన్ యుద్ధం, దాని ప్రభావం కారణంగా ప్రజలు ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఆహార, ఇంధన భద్రతకు ముప్పు వాటిల్లింది. సరఫరాలు నిలిచిపోయాయి. ఆర్థిక అస్థిరత ఏర్పడింది. ద్రవ్యోల్బణం పెరిగింది. అభివృద్ధి నిలిచిపోయింది. ఈ పరిణామాలు సభ్య దేశాలలో విధానపరమైన వాతావరణాన్ని సంక్లిష్టం చేశాయి. ముఖ్యంగా కోవిడ్ మిగిల్చిన నష్టాల నుండి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న వర్థమాన, పేద దేశాలపై ఎక్కువగా ప్రభావం పడింది. ఆర్థిక విధ్వంసం అభివృద్ధిని కుంటుపరచింది' అని డిక్లరేషన్ వివరించింది. రష్యా ఆహార ఉత్పత్తులు, ఎరువులు ప్రపంచ మార్కెట్‌కి చేరడంలో తుర్కియే, ఐరాస మధ్యవర్తిత్వంలో కుదిరిన ఒప్పందాలు చేసిన కృషిని కొనియాడింది. ఉక్రెయిన్ నుండి ఆహారధాన్యాలు సురక్షితంగా రవాణా అయ్యేందుకు కూడా ఈ ఒప్పందాలు ఉపకరించాయని తెలిపింది. రష్యా, ఉక్రెయిన్‌ల నుండి ఆహార ధాన్యాలు, ఆహార పదార్థాలు, ఎరువులు వంటివి పూర్తి స్థాయిలో, సకాలంలో సరఫరా జరగడంతో వర్థమాన దేశాలు, ఆఫ్రికా వంటి పేద దేశాల అవసరాలు తీరాయని వివరించింది. అందరికీ ఆహార భద్రత, పోషకాహారం అందించేందుకు జి20 సదస్సు

ఆరు సూత్రాల కార్యక్రమాన్ని రూపొందించింది. ప్రతికూల వాతావరణాన్ని తట్టుకొనే, పోషకాహారాన్ని అందించే పంటలపై పరిశోధనల్లో సహకారాన్ని మరింత పటిష్టపరచుకోవాలని పిలుపునిచ్చింది. స్థానికంగా ఎరువుల ఉత్పత్తిని పెంచాలని, భూ ఆరోగ్యాన్ని మెరుగుపరచాలని సూచించింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచి ఆహార నష్టాన్ని, వృథాను తగ్గించేందుకు ఆధునీకరణ పద్ధతులు, పెట్టుబడులపై దృష్టి సారించాలని అభిప్రాయపడింది. ఆహార భద్రతా సవాళ్లను ఎదుర్కోవడంలో వర్థమాన దేశాలకు చేయూత అందించాలని నిర్ణయించింది. ఆహార, ఇంధన ధరలు గరిష్ట స్థాయి నుండి పడిపోవడంతో అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో అస్థిరత ఏర్పడిందని జి20 సదస్సు తెలిపింది. ఈ సంవత్సరాంతానికి వ్యవసాయాభివృద్ధి వనరుల కోసం అంతర్జాతీయ నిధిని పరిపుష్టం చేయాలని నిర్ణయించింది.

# అభివృద్ధికి కేరాఫ్ తెలంగాణ

- ఇది కొనసాగాలంటే ప్రజలంతా ఏకం కావాలి
- ఇరిగేషన్ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి

హైదరాబాద్–ప్రజామంటలు(సెప్టెంబర్–12)




తెలంగాణ అభివృద్ధిని కాంక్షిస్తున్న ప్రజలు మరోమారు కెసిఆర్ సిఎం కావాలని కోరుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు జరిగినా కెసిఆర్ హ్యాట్రిక్ విజయం తప్పదని మాజీ కేంద్రమంత్రి, ఇరిగేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. రానున్న ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాలు రూపొందించారన్నారు. వ్యవసాయాన్ని ఒక పండుగలుగా మార్చారన్నారు. ఉచితంగా గొర్రెలను పంపిణీ చేసి.. గొల్ల కురుమల సంక్షేమానికి కృషి చేశారని ప్రశంసించారు. మాంసం ఉత్పత్తి లోనూ తెలంగాణ నంబర్ వన్ గా ఉందన్నారు. పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలతో పాలన చేరువైందని, ప్రజల చెంతకే అభివృద్ధి, సంక్షేమం అందుతున్నదని పేర్కొన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేసి అన్నిహంగులతో కలెక్టరేట్లతో పాటు ఆఫీసు సముదాయాలను నిర్మించామన్నారు.కొత్త జిల్లాలతోపాటు అవసరమైన చోట రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసిన గొప్ప పాలనా దక్షకుడు అని కొనియాడారు. వాటి ఫలాలు మన కండ్ల ముందు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రతి గ్రామం, పట్టణాలలో జరిగిన అభివృద్ధే ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజావసరాలకు అనుగుణంగా పంచాయతీ రాజ్, నీటి పారుదల, రోడ్లు భవనాల, మిషన్ భగీరథ శాఖలను విస్తరించడం జరిగిందన్నారు. పనిచేసే సర్కారును ఆదరించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసి కెసిఆర్‌ను దీవించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతున్న కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎంగా గెలిపించుకోవాలని కోరారు. అరవై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమిలేదన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి కండ్లముందు కనిపిస్తున్నదని చెప్పారు. ఉద్యమ కాలంలో ఇచ్చిన హామీ మేరకు నీళ్లు, నిధులు, నియామకాలు ఇక్కడి వారికి అందించడంలో సఫలీకృతులయ్యారన్నారు. మూడున్నరేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి బీడు భూములకు గోదావరి జలాలను మళ్లించారన్నారు. మిషన్ భగీరథతో తాగునీటి కష్టాలు తీర్చారని చెప్పారు. సంక్షేమ ఫలాలు అందించడంతో పేదలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఉద్యోగాల భర్తీతో నిరుద్యోగ యువత ఆనందంగా ఉన్నదని చెప్పారు. పేదల అభ్యున్నతి కోసం కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి స్కీంలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ మన రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తయారు చేశారని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉన్నదన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మితే అధోగతి పాలుకాకతప్పదన్నారు. పార్టీలో కొత్త, పాత లేకుండా అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆగని మృత్యుఘోష

- మొరాకా దుర్ఘటనలో 2100 మందిపైగా మృతి
- శిథిలాల కింద ఇంకా అనేకమంది
- కొనసాగుతున్న హాయక చర్యలు
- భూకంపం ధాటికి నిరాశ్రయులైన వేలాదిమంది

న్యూఢిల్లీ, సెప్టెంబర్11: మొరాకోలో సంభవించిన భారీ భూకంపం ఒక్కసారిగా పరిస్థితుల్ని మార్చేసింది. ఈ దుర్ఘటనలో 2100 మందిపైగా మృతి చెందడం కలకలం రేపుతోంది. శిథిలాల కింద ఇంకా అనేక మంది చిక్కుకపోయారు. వారు బయటకు వస్తారన్న ఆశలు కూడా క్రమంగా కనుమరుగైపోతున్నాయి. ఇప్పటికే భూకంపం సంభవించి 48 గంటలు దాటింది. ఇప్పటికీ అక్కడ సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా.. కొండ ప్రాంతాల్లో, మారుమూల గ్రామాల్లో భూకంపం ధాటికి ఇళ్లు ధ్వంసమవ్వడంతో.. సహాయక బృందాల కోసం అక్కడి బాధితులు ఎదురుచూడాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఇక భూకంపానికి కేంద్ర స్థానమైన అట్లాస్ పర్వతాలకు కేవలం ఒక కిలోమీటరు మాత్రమే దూరంలో ఉన్న తిఖ్త్ అనే కుగ్రామం నేలమట్టమైపోవడంతో ఆందోళన నెలకొంది. ఇక్కడి శిథిలాల్లో వెలకితీత కోసం చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ ప్రాంత ప్రజలు పూర్తిగా కట్టుబట్టలతో మిగిలిపోయవడం దృశ్యాలు అందరిని కలిచివేస్తున్నాయి. మరోవైపు మొరాకోలోని భూకంప బాధితులకు సహాయం చేసేందుకు విదేశీ సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. ఇప్పుడిప్పుడే ఆ దేశానికి చేరుకుంటున్నాయి. మరో విషయం ఏంటంటే ఇప్పటికే మొరాకో ప్రభుత్వం యూకే, యూఏఈ, ఫ్రాన్స్, ఖతర్, అమెరికా వంటి దేశాల నుంచి సహాయాన్ని అంగీకరించింది. అలాగే పొరుగున ఉన్నటువంటి స్పెయిన్‌కు చెందిన రెండు బృందాల్లో 86 మంది నిపుణులు జాగిలాలతో మొరాకోకి చేరుకున్నారు. మరోవైపు యూకే నుంచి మరో 60 మంది సిబ్బంది, రెండు సైనిక రవాణా హెలికాప్టర్లు, వైద్య బృందాలు కూడా బయలుదేరాయి. ఇక తమ దేశానికి సాయం ప్రకటించిన దేశాలకు మొరాకో రాజు మహమ్మద్ –6 ధన్యవాదాలు చెప్పారు. ఇదిలా ఉండగా మరో ఆందోళనకర విషయం నెలకొంది. ఇప్పటికే అట్లాస్ పర్వత ప్రాంతాలను వీడి చాలా మంది ప్రజలు ఇతర ప్రదేశాలకు వలస వెళ్లిపోతున్నారు. 120 ఏళ్లలో ఇప్పుడు వచ్చిన ఈ భారీ భూకంపం అక్కడి గ్రామాలను కుదిపేసింది. చాలావరకు ఇళ్లు నెలమట్టమైపోయాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. అలాగే మౌల్య బ్రహిమ్ అనే గ్రామంలో 25 మంది మృతి చెందారు. మరో ముగ్గురి ఆచూకి కనిపించడం లేదు. కఠిన అట్లాస్ పర్వత ప్రాంతాల్లో ఉన్నటువంటి గ్రామాలకు చేరుకునేందుకు సహాయక బృందాలకు సైతం ఇబ్బందిగా మారుతోంది. అక్కడ కనీసం రోడ్లు కూడా లేవు. దీంతో ఇక చేసేదేమి ఆ ప్రాంత వాసులే తమ గ్రామాలను వీడి వలస వెళ్లిపోతున్నారు. ఇదిలా ఉండగా భూకంపం ధాటికి కూలిన నిర్మాణాల శిథిలాలను వెలికి తీసేకొద్ది వందల సంఖ్యలో మృతదేహాలు బయటపడటం కలకలం సృష్టిస్తోంది. మరోవైపు సహాయక చర్యలు సైతం ముమ్మురంగా సాగుతున్నాయి.

# మారుతున్న రాజకీయ పరిస్థితులు చిన్న పార్టీలన్నీ ఒకే తాటి పైకి




## మరో ఐక్య కార్యాచరణతో పోటీకి ప్రయత్నం

సిహెచ్ వి.ప్రభాకర్ రావు,
సీనియర్ జర్నలిస్ట్, 93915 33339



తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిస్థితులలో అనుకోని మార్పులు జరుగు తున్నాయి. నిన్నటి వరకు రాష్ట్రంలోని అన్నీ స్థానాలకు పోటీ చేద్దా మను కొన్న రెండవ తరగతి పార్టీలన్నీ ఒకే తాటిపైకి వచ్చి, తెలంగాణ ఉద్యఆకారుల ఐక్య వేధిక పేర భారాసను ఓడించడమే లక్ష్యంగా ముందుకు పోవాలని నిర్ణయించుకొన్నాయని తెలుస్తుంది. ననిన్నటి వరకు అన్నీ ప్రధాన పార్టీలతో సమానంగా పోటీ పడతామని ప్రకటించిన బిఎస్పి రాష్ట్రాధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీతో కలిసి పోటీ చేయడానికి సిద్ధం అయ్యారు. మరో ఐఎఎస్ అధికారి ఆకునూరి ప్రవీణ్ కుమార్ ఎటు కాకుండా, పరిస్థితులనుజి అంచనా వేస్తున్నారు. బహుజన వాదం అంటూ, రాష్ట్రం అంతా తిరిగిన మాజీ న్యాయమూర్తి చంద్ర కుమార్ వైఖరి ఏమిటో ఇంకా వెల్లడించలేదు. ఎన్నికల్లో ఎటు వైపు ఉంటారో, ఎవరి నుండి పోటీ చేస్తారో, లేక వొంటరిగానే పార్టీ అంటూ ముందుకు వస్తారో తెలియడం లేదు. ఇక ఫార్వర్డ్ బ్లాక్, ఆర్జేడి, ఎల్ జే పీ(రామ్ విలాస్ పాశ్వాన్), శివసేనలు కూడా తెలంగాణ ఉద్యమకారుల పేర ఎన్నికల్లో పోటీ చేయాలని, వీలైతే అందరూ ఒక తాటి పైకి రావాలని ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది. ఇందులో జనసమితి నాయకులు కోదండరామ్ ను మళ్ళీ ముందుంచి, మరో ప్రయత్నం చేయడానికి కొంతమంది ప్రయత్నిస్తున్నారు. మతత్వ బిజేపి ని ఓడించడానికే భారాసతో మునుగొడులో జతకట్టామని చెప్పిన కమ్యూనిస్ట్ పార్టీలు, ఇప్పుడు దిక్కుతోచని పరిస్థితిలో చిక్కుకొన్నాయి. స్వయంగా పోటీ చేయలేక, క్యాడర్ కు జవాబు చెప్పుకోలేని అయోమయంలో పడిపోయిన ఉభయ కమ్యూనిస్టులు, ఎవరు తమకు అండగా ఉంటారా అని వెదుకు తున్నాయి. నిన్నటి వరకు భారాస పంచన ఉన్న ఉభయ కమ్యూనిస్ట్ పార్టీలు, ఎటు తోచక, ఇప్పుడు కనీసం రెండు మూడు సీట్లయినా ఇమ్మని కాంగ్రెస్ వైపు మళ్ళాయి. ఇక నిన్నటి వరకు అన్నిపార్టీల లానే తాము పోటీచేస్తామని చెప్పిన ఆమ్ ఆద్మీ పార్టీ ఇప్పుడు ఇండియా కూటమి లో ఉండడంతో ఎటు తోచని స్థితిలో ఉంది. అదీ కాకుండా, తెలంగాణలో డానికి ఇంకా పట్టు దొరకలేదు. మేధావి వర్గంలోకాని, సామాన్య పర్జలలో కానీ బలమైన నాయకుణ్ణి గుర్తించడంలో ఆమ్ ఆడమీ పార్టీ విఫలం అయింది. తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో, రాబోయే శాసన సభ ఎన్నికల గోదాలో మిగిలిన ప్రధాన పార్టీలు భారాస, కాంగ్రెస్, బిజెపి లు మాత్రమే. ఈ పార్టీలలో పోటీచేయాలని అనుకొన్న నాయకులు, టిక్కట్టు రాని నాయకులు, తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఇతర అవకాశాలను వెదుక్కొనటున్నారు. నిన్నటి వరకు తెలంగాణ ఉద్యమకారులకు వెన్నంటి ఉంటామని చెప్పిన కాంగ్రెస్, బిజెపి లు గెలుపు గుర్రాలే కావాలంటూ, నిన్నటి మాటలను మరిచిపోయి, అంగబలం, అర్థబలం, ఉన్న నాయకుల వెంట పడుతున్నాయి. ఉద్యమకాలంలో కానీ, ఆతరువాత కానీ సరియైన గుర్తింపు దొరకని నాయకులు, కొత్తగా ఈ పదేళ్లలో ఎదిగిన నాయకులు, ఈ ఎన్నికల్లో తప్పక పోటీ చేసి తీరాలనే ఖచ్చితమైన నిర్ణయంతో, కసితో ఇప్పటికే కోట్లాది రూపాయలను ఖర్చుచేసిన వారు, స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే బదులు, ఏదో ఒక గుర్తింపు ఉన్న పార్టీ టిక్కట్టు పై పోటీ చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నారు. ఈ నాటి రాజకీయాలలో స్వాతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తే, ఎన్నికల సంఘం దగ్గరే కాకుండా, ప్రజలలో కూడా, అంతగా గుర్తింపు రాదని, పైగా స్వాతంత్ర్య అభ్యర్థికి ఇచ్చే ఎన్నికల గుర్తును ప్రజాలలోకి తీసుకెళ్లడం కూడా కష్టమని భావిస్తున్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్, బిజేపి, భారాస లలో ఉంది, ఏదో ఆశించి, భంగపడ్డ అనేక మంది నాయకులు ప్రత్యామ్నాయ పారీలకై చూస్తున్నారని, అలాంటి వారందరినీ ఒక చోట చేర్చి, ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి, రాబోయే ప్రభుత్వంలో ఎంతో కొంత లబ్ది పొందాలని చూసేవారు లేకపోలేదు. నిర్మల్ లో ఇంద్రకరణ్ రెడ్డి, సిర్పూర్ లో కోనేరు కొనప్ప బహుజన సమాజ పార్టీ టిక్కట్టుపై గెలిచి అధికార పార్టీలో చేరిపోయారు. గత చరిత్రను దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే రాష్ట్రంలో చురుకుగా ఉన్న వాటితోపాటు, మరికొన్ని ఉత్తర భారతదేశ, దాలతీయ నేపథ్యం ఉన్న పారతేలను జత కలుపుకొని, కాంగ్రెస్, భారాస లను దెబ్బతీయడానికి కొంతమంది సీనియర్ నాయకులు వ్యూహరచన చేస్తున్నారు. భారాస లో ఇప్పటికే 115 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. మహా అయితే 5 లేదా పది స్థానాలలో అభ్యర్థులను మరచే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇక కాంగ్రెస్ లో పాత కాపుల బెడద పడలేక యువ నాయకత్వం వేరే దారి చుకోవాలని భయస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒక వేల ఏ పార్టీ టిక్కట్టుపై గెలిచినా, అధికారంలోకి రాబోయే పార్టీ తమ బలం పెంచుకోవడానికి, చిన్నాచితకా పార్టీల నుండి, స్వాతంత్ర్య అభ్యర్థులుగా గెలిచిన వారిని తమలో కలుపుకొని, తగిన ప్రతిఫలం చెల్లిస్తాయని పాత చరిత్ర చెబుతూనే ఉంది. ఇక తామే అధికారంలోకి వతామని ఇన్నాళ్ళూ ప్రగల్భాలు పలికిన బిజేపి, అసలు సమయం వచ్చే సరికి కళ్ళు తేలేస్తున్నట్లుగా ఉంది. నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్ కన్నా ముందు వరసలో ఉంది, భారాసకు దఢ పుట్టించిన బిజేపి టిక్కట్ల పంపకం, అభ్యర్థుల ఎంపిక విషయంలో వేణీకబడిపోయినట్లు చెప్పుకకవంతు న్నారు. బిజేపి అభ్యర్థిగా పోటీ చేయాలనుకొనే వారు ఎలాంటి దరఖాస్తు రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పడంతో 1200 లకు పైగా దరఖాస్తులు వచ్చాయి. కానీ అందులో 90 శాతం దరఖాస్తులు ఆషామాషీగా, రేపటికి తమ పేరు అధిష్టానం దృష్టిలో ఉంటే ఎందుకైనా మంచీదని భావించి, దరఖాస్తు చేసుకొన్నవారే ఎక్కువగా ఉన్నట్లు వినబడుతుంది. ఎన్ని పార్టీలు ఉన్నా, పాత నగరం పేర హైదరాబాద లో ఏం ఐ ఏం గెలిచే 6 లేదా 7 స్థానాలకు, ఏ పార్టీ కూడా బలమైన అభ్యర్థులను నిలపడం లేదు. అన్నీపార్టీలు ఏం ఐ ఏం తో లోపాయికారి అవగాహనతో, నామమాత్రపు పోటీ మాత్రమే చేస్తున్నాయని అక్కడి ప్రజలు భావిస్తున్నారు. ఏంఐఏం తో గోడవపడితే, రాష్ట్రంలోని పరిస్థితి ఏవిధంగా ఉంటుందో చూడాలి మరి.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటలో పోలీసుల పాత్ర చాలా కీలకం

## జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్

జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు ప్రకారం నిబంధనలు పాటిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికలు నిర్వహణలో పోలీస్ ల పాత్ర చాలా కీలకమైందని జిల్లా ఎస్పీ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలొ రాబోవు రాష్ట్ర శాసనసభ ఎన్నికల నియమావళి, ఎన్నికలకు సంబంధించి పోలీస్ అధికారులు తీసుకోవలసిన చర్యలపై మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి అసిస్టెంట్ ప్రొఫెసర్ చే శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే శాసనసభ ఎలక్షన్స్ సందర్భంగా పోలీసులు అందరూ ఎన్నికల సంఘం నియంత్రణలొ, పర్యవేక్షణ మరియు క్రమశిక్షణకు లోబడి పని చేయాలని సూచించారు.జగిత్యాల జిల్లాలో 5 నియోజక వర్గాల పరిధిలో ఉండటం జరిగిందని ఇప్పటికే ఎన్నికల విధులకు సంబంధించి పోలీస్ సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలు ప్రకారం ఎన్నికలను ఎటువంటి పొరపాట్లు జరుగకుండా చూసుకోవాలని, ఎన్నికలకు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ పరిజ్ఞానం కలిగి ఉండాలి. ఒకటికి రెండుసార్లు విషయాలు తెలుసుకొని పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.పోలీసు అధికారులు సంబంధిత పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల పై పూర్తిగా అవగాహన కలిగి ఉండి, పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఎలాంటి సమస్యలు లేకుండా, సమస్యలు సృష్టించే వారినీ బైండోవర్ చేయాలని తెలిపారు. ఇంతకు ముందు ఎలక్షన్స్ సమయంలో సమస్యలును సృష్టించిన వారి పై పూర్తి నిఘా ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలీస్ అధికారులు ఎలక్షన్ సమయంలో సమస్యలు సృష్టించే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక




గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళిపై పోలీసు అధికారులకు అవగాహన కలిగించిన మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి ని సన్మానించి, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమ లో అదనపు ఎస్పీ ప్రభాకర రావు, డిఎస్పీలు రవీంద్ర కుమార్ వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, రఘు చందర్, డి.వి. రంగారెడ్డి, ఎస్.బి, సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, సి.ఐ. లు, ఎస్.ఐ. లు పాల్గొన్నారు.


# 13న బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): సెప్టెంబర్ 13 బుధవారం భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం చల్గల్ పండ్ల మార్కెట్ లో ఉన్న సందర్భంగా ఇట్టి కార్యక్రమం విజయవంతం లక్ష్యంగా చలిగల్ పండ్ల మార్కెట్ లో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం నిర్వహించి, కార్యక్రమాన్ని కలిసి కట్టుగా విజయవంతం చేయాలని, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. ఈ కార్యక్రమంలో



మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిదులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ దీక్షకు సంఘీభావాన్ని తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



ధర్మపురి జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): అంగన్వాడి ఉద్యోగులను పర్మినెట్ చేస్తూ కనీస వేతనం, గ్రాట్యుటీ, రిటైర్ బెనిఫిట్స్ తో పాటుగా ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ధర్మపురిలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ %ఆ% హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింహరాజు ప్రసాద్, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, ధర్మపురి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీయోద్దీన్, అసెంబ్లీ ఎన్ఎస్యూఐ అధ్యక్షులు అప్పం శ్రవణ్, ఆశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చలో జగిత్యాల, ముదిరాజ్ నిరసన ర్యాలి

కోరుట్ల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): తెలంగాణా రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ఏకైక కులం కేవల ముదిరాజ్ కులం మాత్రమే,అట్టి అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి ఒక్క ఎమ్మెల్యే సిటు కూడా కేటాయించని ప్రభుత్వం పై ఈ రోజు జగిత్యాల ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీకి కోరుట్ల మండలం అయిలాపుర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘము సభ్యులు భారీగా తరలివెళ్లారు. ముదిరాజ్ సంఘ సభ్యులు మాట్లాడుతూ.... మన ముదిరాజ్ కులానికి మేము ఎంత జనాభా ఉంటే అన్నీ సీట్లు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. అదే



విధంగా ముదిరాజ్ లను బీసీ-డి నుండి బీసీ-ఏ కి మార్చాలని డిమాండ్ చేసారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న అయిలాపూర్ ముదిరాజ్ సంఘ సభ్యులందరికి పేరు పేరు ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగన్ వాడీ ఉద్యోగులను ఆదుకోవాలి

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్



కోరుట్ల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): అంగన్ వాడీ ఉద్యోగుల సమ్మె అనేది వాళ్ల కనీస హక్కుల కోసం పోరాడుతున్న శాంతి యుత ఉద్యమం అన్నారు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్. కరోనా కల్లోలంలో ప్రాణాలకు తెగించి, సేవ చేసిన అంగన్ వాడీ ఉద్యోగుల డిమాండ్లను విస్మరించడం తగదు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ జాయింట్ కమిటీ అధ్వర్యంలో తమ కనీస హక్కుల కోసం నిరవధిక సమ్మె చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్ వాడీ ఉద్యోగుల,హెల్పర్ల సమ్మెకు సంఘిబావం ప్రకటించిన తిరుమల గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్దించినప్పటి నుంచి కల్వకుంట్ల కుటుంబం. మరియు బి అర్ ఎస్ తొత్తులు తప్ప ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డకు కేసీఆర్ పాలన అనేది శాపంలా మారిందని అన్నారు.. అంగన్ వాడీ ఉద్యోగులను, హెల్పర్లను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పెన్షన్, ఈఎస్ఐ మరియు ఉద్యోగ భద్రత కల్పించాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని,రిటైర్ మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు, హెలర్లకు 5 లక్షలు చెల్లించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తూ, మరి ముఖ్యంగా అంగన్ వాడీ సెంటర్ల మౌలిక సదుపాయాలు మెరుగు పరచాలని, మంచి క్వాలిటీ ఉన్న ఆహారాన్ని వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. స్థాయికి మించి ఎంతో సేవ చేస్తున్న అంగన్ వాడీ ఉద్యోగులు తమ న్యాయ పూరితమైన హక్కుల కోసం నిరవధిక సమ్మెకు దిగిన తక్షణమే పై అధికారులు బెదిరింపులకు దిగుతూ, సెంటర్ల తాళాలు పగులగొట్టి నడిపే ప్రయత్నం చేస్తాం,మిమ్మల్ని ఉద్యోగాల నుంచి తొలగిస్తాం అని ఇంకా అనేక విధాలుగా బల ప్రయోగం చూపించడాన్ని తిరుమల గంగాధర్ తీవ్రంగా ఖండించడం జరిగింది... కరోనా కల్లోలంలో తమ ప్రాణాలను తమ కుటుంబ ప్రాణాలను సైతం పణంగా పెట్టి వారు అందించిన సేవలను విస్మరించడం అనేది దురదృష్ట కరం అని అన్నారు.. అంగన్ వాడీ టీచర్లకు ,హెల్పర్లకు కాంగ్రెస్ అండగా ఉంటుందని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాల ప్రజల యోగక్షేమాలతో పాటుగా ఉద్యోగుల సంక్షేమం, భద్రత మీద కూడా తప్పకుండా దృష్టి పెట్టి పని చేస్తుందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే ఈ అహంకార బిఆర్ఎస్ పార్టీ ని గద్దె దించే సమయం ఆసన్నమైందన్నారు.




జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయ కలశ పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. పాల్గొన్న ఎంపీపీ రాజేంద్రప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఎంపిటిసి సౌజన్య తిరుపతి, ఆరే రవి, నక్క హరీష్,దుంపల కరుణాకర్ రెడ్డి, మెడపట్ల శేఖర్, గొల్లపల్లి రవి



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను కలిసిన తెలంగాణ రాష్ట్ర మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డు ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా జాక్ సభ్యులు. మార్కెట్ కమిటీ సెక్యూరిటీ గార్డ్స్ కు పే స్కేల్ అమలు చేయాలని, వారి ఉద్యోగాన్ని రెగ్యులర్ చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేయగా, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానన్న ఎమ్మెల్యే.

# జాతీయ స్థాయి కళోత్సవాలలో "ధనశ్రీ" కి పలు అవార్డులు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఆంధ్రప్రదేశ్ తిరుమల తిరుపతి దేవస్థానం సౌజన్యంతో శ్రీకృష్ణ దేవరాయ కళాదర్భా 33 వ, జాతీయ స్థాయి సంగీత, సాహిత్య, నృత్య కళోత్సవాలు మయూరి నాట్యకళాక్షేత్రం కుండే అరుణరాజ్ కుమార్ ఆధ్వర్యంలో ముల్కనూర్ గ్రామానికి చెందిన రామారపు సంధ్యారాణి-రాజుల కుమార్తె రామరపు ధనశ్రీ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ధనశ్రీ ప్రతిభను సన్మానిస్తూ, అవార్డు అందజేశారు. ధనశ్రీ ప్రతిభకు రవీంద్రభారతి, త్యాగరాయ గాన సభ వివిధ కార్యక్రమాల్లో అనేక అవార్డులు అందుకుంది.



జనగామ పట్టణం లోని 27 వార్డు లోనీ పాత బీట్ బజార్లో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల ఉత్సాహం కోసం "గుంజ స్థాపన" గోవిందయ్య గారి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం. పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, పజ్జురి లక్ష్మీనరసయ్య, కమిటీ సభ్యులు ఐత శ్రీకాంత్, బచ్చు అశోక్, సోమ హనుమంతరావు, నందకిషోర్ బజాజ్, పాండు, బచ్చు రమేష్, గోవిందులోయ, అరుగుల శ్రీనివాస్, తోట పాండు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థికి ఆర్థిక సహాయం

కోరుట్ల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఏసికోని గుట్ట ప్రాంతానికి చెందిన కడుపేద కుటుంబం ఎగుళ్ల మురళి - లక్ష్మి ల కూతురు పాలిటెక్నిక్ విద్యార్థిని ఎగుళ్ళ అక్షయ పరీక్షల ఫీజు చెల్లించే స్థితిలో కూడా లేకుండా పరీక్షలు రాయలేని స్థితిలో ఉన్నందున వారి ఫీజు నిమిత్తం క్లబ్ సెక్రటరీ కుందారపు మహేందర్ ను సంప్రదించగా వెంటనే క్లబ్ లో విషయం చెప్పగానే మన కోరుట్ల లయన్స్ క్లబ్ మెంబర్ లయన్ మామిడి మణికంఠ సిఏ వెంటనే స్పందించి ఈ రోజు వారి ఇంటికి వెళ్ళి ఆ అమ్మాయితల్లి దండ్రులకు పరీక్షల ఫీజు నిమిత్తం 5500/- రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగింది. వారు కృతజ్ఞతతో క్లబ్ వారికి ధన్యవాదాలు తెలిపినారు. క్లబ్ ద్వారా ఇంత తొందరగా సహాయం



అందించిన మణికంఠ కు క్లబ్ పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వనపర్తి చంద్ర మోహన్, కోశాధికారి కొండ బత్తిని అనంత కృష్ణ ప్రసాద్, క్లబ్ సీనియర్ నాయకులు పోతని ప్రవీణ్ కుమార్, మంచాల జగన్, మామిడి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్టేడియంలో జిల్లాస్థాయి పోటీలు



మెట్ పల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): మెట్ పల్లి అంబేద్కర్ స్టేడియంలో జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలు జరిగాయి. దీనిలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జెండా ఊపి జిల్లా పోటీ క్రీడలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లా అథ్లెటిక్స్ జనరల్ సెక్రెటరీ ముత్తయ్య రెడ్డి మాట్లాడుతూ ఇందుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్ల ఇవ్వడం జరుగుతుందని ఇందులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పోటీలో పాల్గొంటారని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... విద్యార్థులు క్రీడల్లో పాల్గొని తెలంగాణ పేరు ప్రత్యేకతలు తేవాలని రాష్ట్రస్థాయిలను రాక భారతదేశ స్థాయిలో పాల్గొని మన తెలంగాణ కీర్తి ప్రతిష్టలు విదేశాల్లో కూడా తీసుకెళ్లాలని విద్యార్థులను కోరారు తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎప్పుడు ప్రాధాన్యత ఇస్తుందని మీకు ఏ సౌకర్యం కావాలన్నా అన్ని సౌకర్యాలు కోరుట్ల నియోజకవర్గంలో క్రీడల కోసం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానవేణి సుజాత సత్యనారాయణ జిల్లా జనరల్ సెక్రెటరీ ముత్తయ్య రెడ్డి ,అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు కొమురయ్య, కార్తీక్, ఉపాధ్యక్షులు అంజయ్య, రామదాసు, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వ అధికారులు ప్రాధాన్యత

## కలెక్టర్ యాస్మిన్ భాష



జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, రెవిన్యూ అదనపు కలెక్టర్ బిఎస్ లత, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. వివిధ సమస్యలపై ప్రజావాణికి విచ్చేసిన ప్రజల నుండి 25 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో దూరం నుంచి కష్ట పడి తమ సమస్యలపైన వినతులను ఇవ్వడానికి ప్రతీ సోమవారం కలెక్టరెట్ కీ ప్రజలు వస్తుం టారని... ఆయా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టందుకు ఎల్లప్పు డూ వివిధ శాఖల అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రభు త్వ సంక్షేమ పథకాల అమలుతో పాటు గ్రీవెన్స్ లో వచ్చిన ధరఖాస్తులను పరిశీలించే విషయంలో అన్ని శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ద కనబరుస్తున్నారన్నారు. ఎంతో నమ్మకంతో తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరెట్ లో జరిగే ప్రజావాణికి వచ్చే ప్రజల పట్ల జిల్లా యంత్రాంగం ఎప్పుడు సహాయ సహకారాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రజావాణిలో సంబంధిత వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన



## బహుజన్ సమాజ్ పార్టీ మద్దతు

జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): జిల్లా సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన సమ్మెకు బహుజన్ సమాజ్ పార్టీ స్టేషన్ ఘనపూర్ అసెంబ్లీ నియోజకవర ఇంచార్జి డా. తాళ్ళపల్లి వెంకటస్వామి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సమగ్ర శిక్షా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీతకరించి వెంటనే కనీస వేతనలు అమలు చేయాలని, గత 15 సంవత్సరాలుగా జిల్లాలో 427 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు పనిచేస్తున్న. విద్యాశాఖలో కీలకంగా ఉంటూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికై కృషి చేస్తు అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికి నాన్ టీచింగ్ స్టాఫ్ నుండి మొదలుకొని టీచింగ్ స్టాఫ్ వరకు కేవలం నెలకు 6500 నుండి 9500 వరకు జీతాన్ని తీసుకుంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, నేటి వరకు వీరు క్రమబద్ధీకరణకు నోచుకోలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మండల అధ్యక్షులు వంగాల కుమార్, స్టేషన్ ఘనపూర్ బివిఎఫ్ నియోజకవర్గం కన్వీనర్ నీరటి దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 18న వినాయక చవితి,27న నిమజ్జనం

జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): రానున్న వినాయక చవితి ఉత్సవాల తేదీలను జనగామ జిల్లా ఉత్సవ సమితి ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో వెలసిన హనుమత్ రామనాథ సహిత శ్రీ సీ తా రా మ చ ం ద్ర స్వా మి దేవస్థానంలో గణేష ఉత్సవ సమితి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో ప్రముఖ జ్యోతిష్య పండితులు, జ్యోతీష్య శిరోమణి, మహర్షి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ పాల్గొని మాట్లాడారు. శాస్త్ర పూర్వ సిద్ధాంత రీత్యా భాద్రపద శుద్ధ చవితి మధ్యాహ్న వ్యాపినిగా గ్రహించాలని, రెండు రోజులు తిథి వ్యాపించిన సందర్భాలలో తదియతో కూడిన చవితి గ్రహించాలని తెలిపారు. ఇదే విషయాన్ని తెలంగాణ విద్వత్సభ కూడా ప్రకటించినట్లు తెలిపారు. ఉత్సవ సమితి ప్రతినిథులు గునిగంటి రామకృష్ణ, బచ్చు బాలనారాయణ మాట్లాడుతూ.... ఈ నెల 18న వినాయక చవితి ఉత్సవాలు, వినాయక ప్రతిష్ఠ ప్రారంభం చేస్కోవాలని, 27వ తేదీన నిమజ్జనం నిర్వహించుకోవాలని ప్రకటించారు. ఈ సమావేశంలో ఉత్సవ సమితి గుజ్జుల కుమారస్వామి, రాజేశ్వర్ భార్గవ, దేవస్థాన కార్యదర్శి యెలసాని రాంబాబు పాల్గొన్నారు.



# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని

## మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొనడం సిగ్గు చేటు

మెట్ పల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): సహకార సంఘాలలో యూరియా నిల్వలు లేక ఒక దిక్కు రైతులు ఆందోళన చెందుతుంటే మరో దిక్కు రాష్ట్రంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొనడం సిగ్గు చేటని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ మండిపడ్డారు. ఆయన సోమవారం మెట్ పల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రైతులకు సకాలంలో అందించవలసిన యూరియాలో కొరతను సృష్టిస్తే పంట దిగుబడిలో నష్టం వాటిల్లే అవకాశం ఉందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో గత 15 రోజులుగా తీవ్ర యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా స్థానిక ఎమ్మెల్యేకు రైతులపై కనీస చిత్తశుద్ధి లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వ్యాపారులు 268 రూపాయలకు లభించే ఒక్కో యూరియా బస్తాకు 320 రూపాయలు అనగా 52 రూపాయలు అదనంగా వసూలు చేస్తున్నారని, సీజన్ మొదటి దశలోనే ప్రభుత్వం యూరియా కొరతను సృష్టించి ప్రైవేట్ వ్యాపారుల కొమ్ము కాస్తుందని విమర్శించారు. మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పేదానికి భిన్నంగా క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఉన్నాయని, మంత్రి నిరంజన్ రెడ్డికి రైతులపై నిజంగానే చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా సహకార సంఘాల్లో యూరియా కొరత లేకుండా రైతులకు అవసరమైనంత మేరకు యూరియా నిలువలు ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వార్డు కౌన్సిలర్ యామ రాజయ్య, కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు కటకం గంగారెడ్డి, అల్లూరి లింగారెడ్డి, అంబటి హనుమంత రెడ్డి, సార్ల అంజిరెడ్డి, తోట భీమయ్య, తేలు నరేష్, సంగు గంగాధర్, రాజా గౌడ్, మొరంపల్లి శంకర్, తాండ్ర నర్సయ్య, రావుల గణేష్, పల్లికొండ ప్రవీణ్, బర్ల అర్జున్, శ్రీ వర్ధన్ రమేష్, ఎండి షరీఫ్ ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 4



# లోక్‌పాల్‌తోనే రాజకీయ అవినీతికి చరమగీతం!

విభజిత ఆంధ్రదప్రదేశ్‌లో కక్షపూరిత రాజకీయాలు సాగడం దురదృష్టకరం. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించాల్సిందే. దానికి హంగామా అవసరం లేదు. కేసులు నమోదు చేసి నేరుగా అరెస్ట్ చేసి కేసు నడిపించవచ్చు. చంద్రబాబు అరెస్ట్ వ్యవహారంలో పోలీసులు వ్యవహరించిన తీరు హేయంగా ఉంది. నంద్యాలలో శుక్రవారం అర్ధరాత్రి నుంచి హైడ్రామా సృష్టించాల్సిన అసవరం లేదు. విజయవాడలోని ఎసిబి కోర్టుకు తీసుకుని రావడానికి పదిగంటల పాటు నానా హంగామా సృష్టించాల్సిన అసవరం అంతకన్నా లేదు. గతంలో కొన్ని కేసుల్లో ఉన్న జగన్ జైలుకు వెళ్లి వచ్చాక..బెయిల్‌పై ఉంటూ సిఎంగా అధికారంలో ఉన్నారు. నిజానికి మనదేశంలో చట్టాలు సక్రమంగా లేకపోవడం వల్లనే రాజకీ నేరాలకు సకాలంలో శిక్షలు పడడం లేదు. రాజకీయ నాయకులు తాము చేసే అక్రమాలపై సులువుగా తప్పించుకుంటున్నారు. లాలూ ప్రసాద్ యాదవ్ కేసునే తీసుకుంటే ఎన్నో ఏళ్లుగా ఇది నానుతోంది. నిజానికి కాలపరిమితి విధించి తీర్పులు వెలువరించేలా మన శిక్షాస్మృతిని మార్చుకోవాల్సిన అసవరం ఉంది. అలాగే కేసుల్లో బెయిల్‌పై ఉన్న వ్యక్తి సిఎం పోస్టుకు తగునా అన్నది కూడా చూడాలి. ఇలా నేరాలు చేసే వారంతా మన పాలకులు అవుతూ పోతుంటే ప్రజాస్వామ్యంలో నేర సామ్రాజ్యం రాజ్యమేలుతుంది. దీనికితోడు ఎపిలో అరాచకం, అక్రమాలు రాజ్యమేలుతున్నాయి. కక్ష రాజకీయాలు రాజ్యమేలుతున్నాయి. అలాగని చంద్రబాబు సుద్దపూస అని చెప్పడానికి లేదు. రాజకీయ పరపమపద సోపానంలో ఆయన ఎందరినో తొక్కి పైకి వచ్చారు. సొంతమామ ను వెన్నుపోటు పొడిచారు. వేలకోట్లు సంపాదించారు. అనేక కేసుల్లో అవినీతి జరిగివుంటే ఆధారాలు చూపి చంద్రబాబును నిలదీయాల్సిందే. అయితే పగతో, ప్రతీకారంతో ఇన్నాళ్లుగా రగిలిపోతున్న జగన్ పాలనలో పోలీసులు తీరు కూడా దారుణంగా ఉందనడానికి చంద్రబాబు అరెస్ట్ వ్యవహారమే నిదర్శనంగా చూడాలి. తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును సీఐడీ పోలీసులు హైడ్రామా మధ్య శనివారం తెల్లవారుజామున అరెస్టు చేయడం పోలీసుల అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా చూడాలి. అవినీతి కేసులలో తాను జైలు జీవితం అనుభవించాక వచ్చిన అధికారం కావడంతో సహజంగానే కసి పెరిగిందని కనిపిస్తోంది. జగన్, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చంద్రబాబును , పవన్ కళ్యాణ్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నారు. హుందా రాజకీయాలను పక్కన పెట్టారు. నైపుణ్యాభివృద్ధి సంస్థలో నిధులు దుర్వినియోగం జరిగాయంటూ 2021లో కేసు నమోదు చేశారు. ఇప్పుడు 2023 చివరిలో, అది కూడా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, నిధుల దుర్వినియోగం జరిగిందంటూ చంద్రబాబును అరెస్టుచేశారు. విచిత్రం ఏమిటంటే నిధులు విడుదల చేయడంలోనే కాకుండా అందుకు సంబంధించిన ఒప్పందాలపై నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎండీగా,సంబంధిత శాఖ కార్యదర్శిగా సంతకాలు చేసిన ప్రేమచంద్రారెడ్డిని మాత్రం కేసులో ముద్దాయిగా పేర్కొనలేదు. 2021లో కేసు నమోదు చేసినప్పుడు చంద్రబాబును నిందితుడిగా పేర్కొనలేదు. ఇప్పుడు రెండున్నరేళ్ల తర్వాత ఎవరో ఆడిటర్ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా చంద్రబాబు ను నేరుగా అరెస్టు చేశారు. అసలు చంద్రబాబుపై ఏపీ సీఐడీ పెట్టిన కేసే డొల్లతనంతో కూడుకున్నదనడాని కి ఇంతకన్నా దాఖలాలు అవసరం లేదు. సీఐడీ అధికారులు అత్యుత్సాహంతో చంద్రబాబుపై ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ కింద కేసులు పెట్టారు. అదే యాక్ట్ కింద నోటీసులు ఇచ్చి అరెస్టు చేశారు. అయితే అవినీతికి పాల్పడితే తాటతీయాల్సిందే. అందుకు ఎవరు కూడా మినహా యింపు కాదు. జగన్ పాలనలో జరుగుతున్న ఇసుక, మైనింగ్ మాఫియాలనపైనా చర్యలు తీసుకుని ఉంటే ప్రభుత్వ సచ్ఛీలతను ప్రజలు మెచ్చుకునే వారు. కానీ అలా జరగకపోవడంతో ఇదంతా రాజకీయ కక్షతో చేస్తున్న పనిగానే ప్రజలకు కనిపిస్తోంది.

అవినీతి కేసుల్లో ఎవరు ఉన్నా నిగ్గు తేల్చాల్సిందే. ఇలాంటి సదర్భాల్లో కేంద్రంలో ప్రత్యేక వ్యవస్థ ఉండాలి. పాలకులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా విచారణ జరపాల్సిందే. లోక్‌పాల్ బిల్లు తెస్తే తప్ప రాజకీయ నాయకుల ఆటలు కట్టడి కావు. రాజకీయ అవినీతిని అరికడితే తప్ప మనదేశం బాగు పడదు. చంద్రబాబు కావచ్చు.. జగన్ కావచ్చు..కెసిఆర్ కావచ్చు..అవినీతి ఎవరిదైనా సత్వర విచారణ చేయించి బొక్కలో తోయాల్సిందే. పాలకులన్న వారు నిజాయితీగా ఉండేలా మన చట్టాలు ఉండాలి. అక్రమ సంపాదనలపై నిఘా కన్ను వేయాలి. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలన్న అన్నా హజారే డిమాండ్‌ను ప్రధాని మోడీ పక్కన పెట్టారు. లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడంతో పేటు రాజకీయ నేతల అవినీతి కేసుల్లో త్వరగా విచారణ జరిపి, తీర్పులు వచ్చేలా చూడాలి. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో రాజకీయ అవినీతిని కూడా ఎజెండాగా చేయాలి. ఏడాదిలోగా ఎలాంటి కేసుకైనా విచారణ ముగించి తీర్పు వచ్చేలా వ్యవస్థలను బలోపేతం చేయాలి. కఠిన శిక్షలు అమలు చేయాలి. చైనాలోలాగా కఠిన శిక్షలు వేస్తూ పోతే తప్ప రాకీయ అవినీతికి చరమగీతం పాడలేం. లేకుంటే తిండికి, గుడ్డకు కూడా గతిలేని వాడు గద్దెనెక్కడం..వందలు, వేల కోట్లకు అధిపతిగా మారడం చూస్తున్నాం.

మోడీ హయాంలో కూడా సిబిఐ, ఇడి దాడులు జరుగు తున్నా అవన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలుగానే ఉంటున్నాయి. ఎక్కడా ఒక్క కేసులో శిక్షలు పడ్డ దాఖలాలు లేవు.కవిత లిక్కర్ స్కామ్ తీసుకుంటే ఇడి అధికారులకు ముడుపులు ముట్టాయని ఆరోపణలు వచ్చాయి. ఇలాంటివి బయటపెట్టాల్సిన అసవరం ఉంది.

రాజీకయ పార్టీల నేతలంతా ఒకే తాను ముక్కలు కావడంతో లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావడం లేదు. అది వస్తే తప్ప రాజకీయ అవినీతిపరులకు ముకుతాడు పడదు. చంద్రబాబు కేసు జరుగుతున్న క్రమంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో రాజకీయ అవినీతిని అంతమొందించేలా చట్టాలు బలోపేతం చేసే లోక్‌పాల్ వ్యవస్థకు శ్రీకారం చుట్టే సాహసం చేయాలి.

# చరిత్ర పుటలను తిరగ వేస్తే సెప్టెంబర్, 12వ తేదీన అదిల్ షాహీ వంశం

## సెప్టెంబర్ 12...మొఘల్ సామ్రాజ్యంలో బీజాపూర్ రాజ్యం కలిసి పోయిన దినం

చరిత్ర పుటలను తిరగ వేస్తే సెప్టెంబర్, 12వ తేదీన అదిల్ షాహీ వంశం పతనమైన ఘటన కన్పిస్తుంది. ఔరంగ జేబుతో 1686వ సంవత్సరంలో జరిగిన యుద్ధంలో బీజాపూరు రాజ్యం ఓడిపోయింది. దానితో మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది. ఆదిల్షా షాహీ వంశము పతనమైంది.ఆదిల్‌షాహీ వంశము 1490 నుండి 1686 వరకు బీజాపూరు కేంద్రంగా దక్కన్ పీఠభూమి యొక్క పశ్చిమ ప్రాంతాన్ని ఏలిన షియా ముస్లిం సుల్తానుల వంశము. బీజాపూరు 1347 నుండి 1518 వరకు బహమనీ సుల్తానుల రాజధానిగా ఉంది. 15వ శతాబ్దం చివరలో ఈ సామ్రాజ్యం క్షీణించి, తుదకు 1518లో అంతరించి పోయింది. బహమనీ సుల్తానుల సామంతులుగా ఉన్న ఆదిల్ షాహీలు బహమనీ సామ్రాజ్య పతనం తరువాత స్వతంత్ర రాజులైనారు. ఆదిల్‌షాహీ వంశపు స్థాపకుడు యూసుఫ్ ఆదిల్‌షా. బీజాపూరు సుల్తాన్ 1686, సెప్టెంబరు 12న ఔరంగజేబుతో యుద్ధంలో ఓడిపోయి, మొఘల్ సామ్రాజ్యంలో కలిసిపోయింది.1620లో రెండవ ఇబ్రహీం ఆదిల్‌షా పాలనలో బీజాపూర్ స్వతంత్ర రాజ్యంగా కాక ముందు ఈ వంశ వ్యవస్థాపకుడు యూసఫ్ ఆదిల్ షా (1490-1510), బీజాపూర్ రాజ్య విభాగానికి గవర్నర్ గా నియమింప బడ్డాడు. యూసఫ్ ను, ఆయన కొడుకు ఇస్మాయిల్ ను ఆదిల్ ఖాన్ బిరుదుతో వ్యవహరించే వారు. ఖాన్ అంటే పర్షియన్, మంగోలియన్ భాషల్లో నాయకుడు అని అర్థం. షా బిరుదు కన్నా తక్కువ స్థాయి కలిగినదే అయినా ఖాన్ అనేది రాచ మర్యాద కలిగిన బిరుదు. యూసఫ్ మనవడు ఇబ్రహిం ఆదిల్ షా 1 (1534-1558), తో "ఆదిల్ షా" బిరుదు సామాన్య వాడుకలోకి వచ్చింది. బీజాపూర్ సుల్తానుల సరిహద్దులు కాలానుగుణంగా మారుతూ వచ్చాయి. ఈ రాజ్య ఉత్తరపు టెల్లలు ఎప్పుడూ స్థిరంగానే ఉన్నాయి. ప్రస్తుత దక్షిణ మహారాష్ట్ర నుంచి ఉత్తర కర్ణాటక వరకూ ఈ రాజ్యం విస్తరించి ఉండేది. రాయచూరు అంతర్వేది ప్రాంతాన్ని గెలవడంతో దక్షిణం వైపు వారి విస్తరణ ప్రారంభమైంది. 1565లో తళ్ళికోట యుద్ధంలో గెలుపుతో విజయనగర సామ్రాజ్యాన్ని గెలుచుకుని ఇంకా దక్షిణానికి జరిగారు. మొహమద్ ఆదిల్ షా (1627-1657), తరువాతి దండయాత్రలతో బీజాపూర్ అధికారపు సరిహద్దు మరింత దక్షిణాన ఉన్న బెంగళూరు వరకూ వచ్చాయి. పశ్చిమాన పోర్చుగీస్ పరిపాలనలో ఉన్న గోవా, తూర్పున కుతుబ్ షాహీ వంశం పాలిస్తున్న గోల్కొండ రాజ్యం వరకూ బీజాపూర్ రాజ్యం విస్తరించి ఉండేది.

బహమనీ ప్రావిన్సు రాజధాని అయిన బీజాపూర్ నే వీరు కూడా చివరి వరకూ రాజధానిగా కొనసాగించారు. ఇబ్రహీం ఆదిల్ షా(1534-1558), అలీ ఆదిల్ షా (1558-1579) బీజాపూర్ నగరాన్ని పునర్నిర్మించారు. వీరిద్దరి పరిపాలనా కాలంలో నగరానికి ప్రహారీ, కాంగ్రిగేషన్ మసీదు, రాజభవనాలు, ప్రధాన నీటి సరఫరా మౌలిక సదుపాయాల నిర్మాణాలు చేపట్టారు. వారి వారసులు అయిన ఇబ్రహిం ఆదిల్ షా(1580-1627), ఆదిల్ షా (1627-1657), అలీ ఆదిల్ షా(1657--1672) లు బీజాపూర్ ను సుందరమైన రాజభవనాలు, మసీదులు, సమాధులు, ఇతర కట్టడాలతో మరింత అలంకరించారు. దక్కన్ సుల్తనేట్, ఇండో - ఇస్లామిక్ నిర్మాణ శైలికి అత్యుత్తమ ఉదాహరణాలలో ఒకటిగా నిలిచింది బీజాపూర్ నగరం.

బహమనీ సామ్రాజ్యం పతనం కావడంతో బీజాపూర్ లో అస్థిరత నెలకొంది. విజయ నగర సామ్రాజ్యం, ఇతర దక్కన్ సుల్తానేట్ లతో నిరంతర యుద్ధాల కారణంగా రాజ్యంలో అభివృద్ధి క్షిణించింది. దక్కన్ సుల్తానేట్ మిత్ర రాజ్యాలన్నీ కూటమిగా కలసి 1565లో తళ్ళికోటలో విజయనగర రాజుల్ని ఓడించి, సామ్రాజ్యాన్ని గెలుచు కున్నారు. బీజాపూర్ ఎన్నో ప్రయత్నాల తరువాత ఆఖరుకి పొరుగు సుల్తా నేట్ అయిన బీదర్ ను 1619లో గెలుచు కున్నారు. పోర్చుగీస్ సామ్రాజ్యం గోవాలోని ఆదిల్ షాహికు చెందిన రేవు పట్టణంపై తీవ్ర ఒత్తిడి కొనసాగించే వారు. ఈ రేవుపై పోర్చుగీస్ వారు పెత్తనం చెలాయించే వారు. ఆఖరుకు ఇబ్రహిం పరిపాలనా కాలంలో ఆ రేవు పట్టణాన్ని పోర్చుగీస్ వారు గెలుచు కున్నారు. ఛత్రపతి శివాజీ తిరుగుబాటుతో కొంత ఇబ్బంది ఎదుర్కున్నా, కొన్నాళ్ళు బీజాపూర్ రాజ్యం స్థిరంగానే కొనసాగింది. శివాజి తండ్రి షాజీ బోన్స్ లే ఆదిల్ షా పాలనలో మరాఠా ప్రాంతానికి ప్రధాన సేనాధిపతిగా పనిచేశాడు. తరువాతి కాలంలో శివాజీ మరాఠా ప్రాంతాన్ని గెలుచుకుని స్వతంత్ర మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించాడు. బ్రిటీష్ సామ్రాజ్యానికి ముందు మరాఠా సామ్రాజ్యం భారతదేశం లోని అతిపెద్ద సామ్రాజ్యంగా నిలిచింది. 16వ శతాబ్దం చివరి భాగంలో బీజాపూర్ సామ్రా జ్యానికి మొఘల్ సామ్రాజ్యం దక్కన్ ప్రాంతం లో విస్తరణ ప్రారంభం వల్ల అతిపెద్ద ముప్పు మొదలైంది. శివాజీ తిరుగు బాటుతో బలహీన పడిన బీజాపూర్ సామ్రాజ్యంపై మొఘల్ రాజులు సులువుగా అదుపు సంపాదించ గలిగారు. ఆదిల్ షాహీ సామ్రాజ్యంపై వివిధ ఒప్పందాలు విధించడం ద్వారా మొఘలులు బీజాపూర్ లో విదేశీ పరిపాలన చేయడం ప్రారంభిం చారు. కొన్ని దశల అనంతరం 1636లో బీజాపూర్ రాజ్యం అధికా రికంగా మొఘలుల అధీనంలోకి పాక్షి కంగా వెళ్ళిపోయింది. 1686లో బీజా పూర్ రాజ్యాన్ని ఆక్రమించు కోవడానికి ముందు నుంచీ ఆదిల్ షాహీల ఖజానాను ఖాళీ చేస్తూ వచ్చారు మొఘలులు.



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494



వాస్తవానికి 13వ శతాబ్దం ఆఖరి కాలంలో జిల్లాభూభాగం ఖిల్జీ సుల్తానేట్, ఢిల్లీ సుల్తానేట్ లోకి చేర్చ బడింది. 1347లో జిల్లా భూభాగాన్ని గుల్బర్గాకు చెందిన బహ్మనీ సుల్తానులు ఆక్రమించు కున్నారు. ఈ సమయంలో విజయపూర్ బీజపూర్ అని పిలువబడింది.

1518లో బహ్మనీ సుల్తానేట్ ఐదు రాజాస్థానాలుగా (దక్కన్ సుల్తానేట్‌గా ) విభజించ బడింది. వీటిలో ఒకటి ఆదిల్షాహీ రాజ్యంగా (1490-1686) పాలించ బడింది. స్వతంత్ర బీజపూర్ సామ్రాజ్య స్థాపన చేసిన యూసఫ్ ఆదిల్ షా కాలంలో బీజపూర్ ఉన్నత స్థితికి చేరింది. 1686 నాటికి మొగల్ చక్రవర్తులు బీజపూర్‌ను ఆక్రమించుకున్న తరువాత ఆదిల్షా పాలన ముగింపుకు చేరింది. 1724లో హైద రాబాదు నిజాం స్వాతంత్ర్యం ప్రకటించుకుని దక్కన్‌లో నిజాం సామ్రాజ్య స్థాపన చేసాడు. తరువాత నిజాం బీజపూర్‌ను తనరాజ్యంలో విలీనం చేసుకున్నాడు. 1760లో మరాఠీల ద్వారా నిజాంను ఓటమితో తరువాత బీజపూరును నిజాం మరాఠీల వశంచేసాడు. 1818 నాటికి పేష్వా మూడవ బ్రిటిష్ - మరాఠీ యుద్ధంలో బ్రిటిష్ చేతిలో ఓడించ బడ్డాడు. తరువాత బీజ పూర్ బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగం అయింది.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విష యాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.coఎకు పంపవచ్చు.. -ఎడిటర్

# నాయకత్వ శైలి



జీవితంలో ఎన్నో ఒడుదుడుకులను ఎదుర్కొని కష్టపడి ఉన్నతస్థాయికి చేరుకున్న అనుభవం పండిన రైతు కోటయ్యకు ఒక సమస్య వచ్చి పడింది. తన తదనంతరం పంట పొలాలను చూసుకునే బాధ్యత ఏకైక కుమారుడు హేమంత్‌కు అప్పగించాలనేది ఆలోచన. పొలం పనులకు సంబంధించి అనేక పనులను కుమారుడికి పురమాయించాడు. హేమంత్ వ్యవసాయ శాస్త్రంలో డిగ్రీ పూర్తి చేశాడు. తండ్రి చెప్పినట్లే పొలానికి వెళ్ళి అందరిచేత పని చేయించేవాడు. అయితే ఎవరూ హేమంత్ మాటను లెక్క చేసేవారు కాదు. ఒక నాయకుడిగా గుర్తించేవారు కాదు. హేమంత్ ఈ విషయాన్ని తండ్రి వద్ద మొరపెట్టుకుని బాధ పడ్డాడు. "నాన్నా! నన్ను ఎవరూ నాయకుడిగా గుర్తించడం లేదు" అని హేమంత్ వాపోయాడు."నేను పట్నం నుండి నాయకత్వ శైలి ఎలా అలవరచుకోవాలో తెలియజేసే పుస్తకాలను తెప్పించాను. వాటిని చదివి అలవరచుకో. సమస్య పరిష్కారమౌతుంది" అన్నాడు తండ్రి.ఆ పుస్తకాలను నెల చదివినా హేమంత్‌కు నాయకత్వ శైలి అబ్బలేదు. ఒకరోజు కోటయ్య బంధువు రాఘవయ్య వచ్చాడు. అతనితో విషయం చెప్పాడు కోటయ్య.'మిత్రమా కోటయ్య! పుస్తకాలు చదవడం ద్వారా నాయకత్వ శైలి పూర్తిస్థాయిలో అలవడవు. నీ కుమారును అనుభవం పండిన, నాయకత్వ శైలి మెండుగా ఉన్న నలుగురు రైతుల వద్దకు పంపి కొద్దికాలం క్షేత్రస్థాయిలో వారితో కలసి పనిచేసేలా చూడు. నాయకత్వ శైలి, నాయకత్వ లక్షణాలు అలవడతాయి" అని సలహా ఇచ్చాడు. రాఘవయ్య చెప్పినట్లే తన కుమారుడు నెలకు ఒక రైతు వద్ద క్షేత్రస్థాయిలో కలసి పనిచేసే ఏర్పాటు చేశాడు. నాలుగు నెలలో హేమంత్ క్షేత్రస్థాయిలో పరుల అనుభవాలను గమనించి, తన చుట్టూ తారసపడే ఇతర నాయకుల కార్యశైలిని శ్రద్ధగా అధ్యయనం చేసి అనేక విషయాలు తెలుసుకున్నాడు. వ్యక్తి పరమైన ధర్మ, కుటుంబ సభ్యుడిగా, సంఘం పట్ల ఆచరించవలసిన ధర్మాలను ఆకళింపు చేసుకున్నాడు. మనుషుల దృక్పథాలు, మనస్తత్వాలు సైతం అర్థం చేసుకుని తన ఊరు చేరి మంచి నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు.

# మరుభూమిని తలపిస్తున్న మొరాకో

## భూకంపంతో లక్షలాదిమంది నిరాశ్రయులు



న్యూఢిల్లీ,సెప్టెంబర్11 : ఉత్తరాఫ్రికా దేశమైన మొరాకోలో సంభవించిన పెను భూకంపంలో రెండువేలమందికి పైగా ప్రాణాలు కోల్పోవడంతో సహాయం కోసం బాధితులు ఆర్తనాదాలు చేస్తున్నారు. మరో 600 మంది పైగా గాయపడ్డారు. నివాసాలు నేలమట్టం కావడంతో లక్షలాది మంది నిరాశ్రయులుగా మారారు. భూకంప కేంద్రానికి సమీ పంలోని మర్రాకేచ్ ప్రాంతం మరుభూమిని తలపిస్తోంది. ఎటుచూసినా నేలమట్టమైన భవనాల శిథిలాలు, వాటి కింద నలిగిపోయి ప్రాణాల దిలినవారి మృతదేహాలు, క్షతగాత్రుల హాహాకారాలతో ఆ ప్రాంతమంతటా భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి.ఈ దారుణ విపత్తులో మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. ఈ మహావిలయంలో ప్రాణాలు కోల్పోయినవారికి ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కష్టకాలంలో మొరాకో ప్రభుత్వానికి, దేశ ప్రజలకు అండగా నిలుస్తామని ఆయన ప్రకటించారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన ప్రజలకు సహాయసహకారాలు అందించేందుకు ప్రభుత్వంతో కలిసిపనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జి20 శిఖరాగ్ర సదస్సు కూడా మొరాకో భూకంపం పట్ల దిగ్భ్రాం÷-రతి ప్రకటించింది. విపత్కాలంలో ప్రపంచ దేశాలన్నీ మొరాకో ప్రజలతోనే ఉన్నారని ఈ సదస్సు ప్రారంభానికి ముందు జి20కి ఆతిథ్యమిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేర్కొన్నారు. మొరాకోకు సమష్టిగా సాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మొరాకోలో శుక్రవారం రాత్రి 11.11 గంటలకు రిక్టర్ స్కేలుపై 6.8 తీవ్రతతో భూమి కంపించింది. ఆ తర్వాత సుమారు 20 నిమిషాలకు మరోసారి భూప్రకంపనలు సంభవించాయి. మర్రాకేచ్ నగరానికి దక్షిణంగా 70 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఏర్పడింది. భూకం పం ధాటికి అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పలు ప్రాంతాలలో గాఢాంధకారం అలము కొంది. కోస్తా ప్రాంతంలోని రాబట్, కసబ్లన్కా, ఎస్సావోయురా నగరాలలో కూడా భూమి కంపించింది. భూకంప కేంద్రానికి సమీపంలో ఉన్న మర్రాకేచ్ నగరంలో భవనాలు పేకమేడల్లా కూలిపోయాయి. రెస్టారెంట్ల నుండి పర్యాటకులను ఖాళీ చేయించారు. ఆ దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. నగరంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ కట్టడం, కొన్ని ఇతర భవనాలు కూడా ధ్వంసమయ్యాయి. మృతదేహాలు, కుప్పకూలిన భవనాల శిథిలాలు వీధుల్లో చెల్లాచెదురుగా పడిపోవడంతో భయానక వాతావరణం కన్పిస్తోంది. కొన్ని భవంతులు కూలకపోయినా వాటికి భారీగా పగుళ్లు ఏర్పడ్డాయి. వివిధ ప్రాంతాలలో మహిళలు, చిన్నారులు సహా ప్రజలు రాత్రంతా రోడ్ల పైనే బిక్కుబిక్కుమంటూ ప్రాణభయంతో కాలక్షేపం చేశారు. కొన్ని చోట్ల సాధారణ పరిస్థితులు నెలకొన్నప్పటికీ మరిన్ని ప్రకంపనలు సంభవిస్తాయేమోనన్న అనుమానంతో ప్రజలు తిరిగి తమ నివాసాలకు వెళ్లేందుకు ఇష్టపడలేదు. ఇప్పటి వరకూ ఇలాంటి భారీ భూకంపం సంభవించలేదని స్థానిక మీడియా తెలిపింది. 'భూమి కంపిస్తోన్న సమయంలో నిద్రలో ఉన్నాం. గాల్లోకి ఎగిరిపోతున్నట్టు మాకు అనిపించింది. దాంతో వెంటనే ఇంట్లో నుంచి బయటకుపరిగెత్తాము. మా ప్రాంత మంతా ఏడుపులు, కేకలతో నిండిపోయింది' అని మర్రాకేశ్ స్థానికులు వాపోయారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. గాయపడిన వారితో సమీప ఆస్పత్రులు కిక్కిరిసి పోయాయి. ఈ ప్రకంపనల ప్రభావం పొరుగున ఉన్న అల్జీరియాలోనూ కనిపించింది. అయితే, అక్కడ ఎలాంటి నష్టం సంభవించలేదు. 1980లో అల్జీరియాలో 7.3 తీవ్రతతో తీవ్ర భూకంపం సంభవించింది. నాటి దుర్ఘటనలో 2500 మంది మరణించగా.. 3 లక్షల మంది నిరాశ్రయులుగా మారారు. ఈ ఏడాది తుర్కియే సైతం ప్రకృతి ప్రకోపానికి గురైన సంగతి తెలిసిందే. దాంతో వేలల్లో మరణాలు సంభవించాయి.



# గద్వాల ఎమ్మెల్యేకు ఊరట

## హైకోర్టు ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే

హైదరాబాద్,సెప్టెంబర్11 : గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. గద్వాల ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.గద్వాల ఎమ్మెల్యేగా తన ఎన్నిక చెల్లదని హైకోర్టు ప్రకటించడంపై గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఎన్నికల సంఘం, ప్రతివాదులకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ కేసులో తన వాదనలు కూడా వినాలని డీకే అరుణ సుప్రీంకోర్టులో కేవియట్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే బ్యాంకు ఖాతాలు వెల్లడించకపోవడం తప్పేనని కృష్ణమోహన్ రెడ్డి న్యాయవాది అంగీకరించారు. కానీ, అవి డిపాజిట్లు కాదని, సేవింగ్స్ అకౌంట్స్ కావడం వల్లనే వెల్లడించలేదని చెప్పారు. అవి కూడా కృష్ణమోహన్ రెడ్డి భార్య పేరు మీద ఉన్నాయని తెలిపారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి చెందిన స్థలాన్ని గతంలోనే విక్రయించినట్లు చెప్పారు. అందుకు సంబంధించిన పత్రాలు కోర్టుకు అందజేశారు. అనంతరం జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపంకర్ దత్త ధర్మాసనం సెప్టెంబర్ 24న హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇచ్చింది. ఎన్నికల సంఘానికి, ప్రతివాదులకు నోటీసులిచ్చింది. వాదనలు విన్న సుప్రీంకోర్టు... తదుపరి విచారణ నాలుగు వారాలు వాయిదా వేసింది. కాగా, 2018 అసెంబ్లీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని ప్రత్యర్థి డీకే అరుణ ఎమ్మెల్యే బండ్లపై కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. సుదీర్ఘ వాదనల తర్వాత బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎన్నిక చెల్లదంటూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అనంతరం డీకే అరుణను ఎమ్మెల్యేగా గుర్తిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేకు గెజిట్ విడుదల చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కృష్ణమోహన్.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే విధించింది. దీంతో కృష్ణమోహన్ ఎమ్మెల్యేగా కొనసాగనున్నారు.

prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 5



# మొగిలిపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



మల్లాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. రజక సంఘ సభ్యులు మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మండల రజక సంఘం మండల అధ్యక్షుడు బండపల్లి నరసయ్య, తుక్కయ్య, ధర్మరాజు, ఉషన్న, మోకు రాజేందర్, దండ వేణి వెంకట్ రెడ్డి, వంగ శేఖర్ రెడ్డి, గోల్కొండ పవన్, రజక సంఘ సభ్యులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కు శ్రీకేష్ సెలెక్ట్

# విద్యార్థికి ఘనం సన్మానం




మెట్ పల్లి సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): గత నెలలో హైదరాబాద్ హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో రాష్ట్రస్థాయి క్రీడా విద్యార్థులకు ఎంపిక నిర్వహించగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి కి చెందిన గోరుమంతుల శ్రీకేష్ కు కరీంనగర్ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ లో సీట్ రావడం జరిగింది. సెలెక్ట్ అయిన విద్యార్థికి, వారి తల్లిదండ్రులను గౌరుమంతుల సురేందర్, గౌరుమంతుల విజయ లక్ష్మికు జగిత్యాల జిల్లా పిడి, వ్యాయామ విద్య ప్రధాన కార్యదర్శి చంచు అశోక్ గారు, ఆల్ రౌండర్ గంగాధర్ గారు. కుల సంఘ పెద్దలు, సభ్యులు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గోరుమంతుల మారుతి, భూరం రవి, అమ్ముల ప్రవీణ్, గౌరుమంతుల మురళి, దయ్య రాఘు, నిరటి నరేందర్, మేకల చద్రశేకర్, గద్దల బాలరాజు, జంగం విజయ్, పర్స్ శ్రీనివాస్, బూరం బాబు, సోమిడి దిలీప్, సోమిడి ప్రసాద్, పొట్ట ప్రసాద్, గోరుమంతుల విశ్వతేజ, సోమిడి రాజయ్య, అక్కవత్తుల నరేష్, అమ్ముల పవన్, పొట్ట రేవంత్, పురే రాజేష్, చిటిమెల భూమయ్య, భురం గంగారాం, మరియు మహిళలు గోరు మంతుల అరుణ, కడప గౌరు, పిల్లలు రాహుల్, గణాదిత్య పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు జనగామ టిడిపి ఖండన



జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ పై జనగామ తెలుగుదేశం పార్టీ సోమవారం తీవ్రంగా ఖండించింది. ముఖ్య కార్యకర్తల సమావేశంలో జనగామ నియోజక వర్గ ఇంచార్జీ రామిని హరీష్ మాట్లాడుతూ.... చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ ఎం.అర్.పి.ఎస్. జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ప్రకటన స్వాగతిస్తున్నామని చెప్పారు, జనగామ నియోజక వర్గం కూడా అక్రమ అరెస్ట్ నిరసనగా నాయకులను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, తాళ్లపల్లి ఏల్లేష్, చీకట్ల నవీన్ గౌడ్, ఎండీ ఏక్బాల్, సీసా శ్రీధర్ గౌడ్, బైరు బాబు, పరకాల శ్రీనివాస్, గడ్డం కృష్ణ, ఎండీ చిటమియ, ఎండి సిరజ్ మాచర్ల బిక్షపతి, గోళ్ల శ్రీనివాస్ గుగులోతూ కనకరాజు, కొణిదల కిషన్ ప్రసాద్, సుద్దాల సురేష్, వుల్లెంగుల అన్వేష్, శ్రీకాంత్, బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అసెంబ్లీ బిజెపి టికెట్ కోసం కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర దరఖాస్తు



జనగామ సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): జనగామ అసెంబ్లీ కి బిజెపి నుండి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని బిజెపి సీనియర్ నాయకుడు, ప్రస్తుత మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర కోరారు. హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర పార్టీ ఆఫీసులో టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఈ సందర్భంగా హరిచంద్ర గుప్తా మాట్లాడుతూ బిజెపి పార్టీలో సీనియర్ గా ఉన్న నేను 1989 నుండి పార్టీలో పనిచేస్తూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మూడు పర్యాయంగా ఉన్నానని, రెండుసార్లు మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన తమకు బిజెపి టికెట్ ఇవ్వాలని అన్ని వర్గాల ప్రజలు అండగా ఉన్నారని, అవకాశం కల్పిస్తే గెలుపు సులభం అవుతుందని గుప్తా తెలిపారు.

# మున్నూరు కాపు సంఘ భవనం ప్రారంభోత్సవం

### పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్ పర్సన్



సారంగాపూర్ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): మండలంలోని లచ్చక్క పేట గ్రామంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం భవన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్. డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, సారంగపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగరాజం, సారంగపూర్ బీజేపై మండల అధ్యక్షుడు దిటి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి లెక్కల సందీప్, చెట్లపల్లి భాస్కర్, కంభం రమేష్, ఇత్తడి రఘు, సిద్ధం కిషోర్ మరియు మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఇడిగినేని శేఖర్, కొలగాని తిరుపతి, అత్తినేని గోపాల్, అత్తినేని సత్తన్న, కంభం వెంకట్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొల్ల, కురుమలు తలచుకుంటే ప్రభుత్వాలు కూలుతాయి

### గొర్రెల పంపిణీలో నగదు బదిలీని చేపట్టాలి

### కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా, వినతిపత్రం



జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2వ విడత గొర్రెల పంపిణీ ప్రారంభిస్తారని ఆశతో అప్పు తెచ్చి లబ్దిదారులు గొర్రెల కోసం డి.డి. లు కట్టి 12 నెలలుగా ఎదురుచూస్తున్నా గొర్రెల పంపిణీ లో ప్రభుత్వ నిర్లక్ష్యంను నిరసిస్తూ సోమవారం జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి సాధం రమేష్, జిల్లా అధ్యక్షులు మోటె దేవేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రభుత్వం గొల్ల కురుమలకు ఇచ్చిన హామీని నేరవేర్చాలని గొర్రెల, మేకల సంఘం పెంపకందారులకు నగదు బదిలీ ఇవ్వాలని సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా బి.ఆర్.ఎస్. మండలాధ్యక్షులు, జడ్.పి.టి.సి లు, యం.ఎల్.ఎ. లు గొర్రెల పంపిణీలో భాగస్వామ్యులవుతూ గ్రామాలలో బి.ఆర్.ఎస్. పార్టీలో ఉన్న కార్యకర్తలను మాత్రమే ఎంపిక చేసి, వారి నుండి డబ్బులు వసూలు చేయడం గొల్ల కురుమలను ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని, వెంటనే ప్రజా ప్రతినిధులు ఎంపిక చేయడం అనేది ఉపసంహరించుకొని పార్టీలకు అతీతంగా గొర్రెల పంపిణీ వేగవంతం చెయ్యాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి గొర్రెల పెంపకందారుల సొసైటి ఎన్నికలు నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని దాని ద్వారా సొసైటి కను మరుగు అయ్యే అవకాశాలు ఉన్నాయని, తక్షణమే సొసైటి ఎన్నికలు నిర్వహించాలని, వర్షాకాలం ప్రారంభమై 3 నెలలు దాటుతున్నా నాణ్యమైన మందులు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని, తక్షణమే మూగ జీవాలకు సరిపడ నాణ్యమైన మందులు అందించాలన్నారు. జనగామ పట్టణములో సుమారుగా 1000 మంది గొల్ల కురుమల కుటుంబాలు ఉన్నాయని, ప్రక్కనే ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉన్న గొల్ల కురుమలకు, హన్మకొండ జిల్లా కేంద్రములోని చుట్టుప్రక్కల గ్రామాలలో గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీ చేపట్టారని, కానీ జనగామ పట్టణములోని గొల్ల కురుమలకు గొర్రెల పంపిణి చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యంకు నిదర్శనం అని, వెటర్నరీ షాప్స్ లో నకిలీ మందులు విక్రయిస్తున్నా తనిఖీలు చేయడం లేదని అన్నారు. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్రెల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా, ఈ-ల్యాబ్లో ఆధార్ నెంబర్లు తప్పుగా పేర్లు నమోదు అయిన వాటిని వెంటనే సరిదిద్దాలని, 50 సం.రాలు నిండిన గొల్ల కురుమలకి నెలకు రూ.5 వేల ఫించన్ ఇవ్వాలని, సొసైటి ఎన్నికలు తక్షణమే నిర్వహించాలి. గొర్రెలకు నాణ్యమైన మందులు అందించాలి. గొర్రెల పంపిణీకి బదులు నగదు బదిలీ చెయ్యాలి. ఖాళీగా ఉన్న వెటర్నటి డాక్టర్ పోస్టులు భర్తీ చెయ్యాలి. మొబైల్ అంబులెన్స్ ద్వారా పశువులకు, గొర్రెలకు నాణ్యమైన వైద్యం ఉండే విధంగా చర్యలు చేపట్టాలి. జనగామ పట్టణ కేంద్రములో ఉన్న గొల్ల కురుమలకు కూడా గొర్రెల పంపిణీ చేపట్టాలి. చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం ను అదనపు కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జిగారి యాదగిరి, గుండా వెంకటయ్య, కన్నెబోయిన బాలరాజు, భూమల్ల కుమారస్వామి, ఆవుల ప్రభాకర్, గద్ద రాజు, గాజుల రాములు, కర్రె నాగరాజు, వెల్దండ తిరుపతి, మాల్ల యాకయ్య, బాలమైన శ్రీను, గోరిగె యాదగిరి, ఉలిగిళ్ళ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ దీక్ష

- సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు



జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలోని స్థానిక తాహసిల్ చౌరస్తా వద్ద అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరావధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి. అంగన్వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి. కనీస వేతనంగా 26 వేల రూపాయలు చెల్లించాలి. ఈ సందర్భంగా డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని, అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు. కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిట్యూడ్ చెల్లిస్తున్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని 2018 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు 1500/-లు, హెల్పర్లకు 750 లు, మినీ వర్కర్లకు 1250 లు కేంద్ర ప్రభుత్వం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్ తో సహా చెల్లించాల్సి ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ టీచర్లను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ఈ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రానున్నది బిజెపి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం తప్పకుండా మహిళా సంక్షేమ దిశగా అడుగులు వేసేలా పనిచేస్తామని తెలియజేసుకుంటూ అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, సారంగాపూర్ మండల్ అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జగిత్యాల రూరల్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, గంగరాజాం మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఆపదలో తోడుగా నిలుస్తున్న జెఎస్ఆర్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): మండలంలోని ముస్తఫాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన శివరాత్రి ఐలయ్య కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి (జెఎస్ఆర్) ఆదేశానుసారం వారి కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు పరామర్శించారు. అనంతరం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల పట్టణంలోని స్థానిక బ్రాహ్మణవాడలో గల హరిహరాలయంలో శ్రావణమాస చివరి సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. ఆశీర్వచనం అందించి స్వామివారి ప్రసాదాన్ని అందించిన వేద పండితులు మరియు బ్రాహ్మణ సంఘం సభ్యులు. ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించడం జరిగింది.



జనగామ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి నగరేశ్వర శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా నిర్వహించిన "లక్ష పుష్పార్చన".

# చివరి శ్రావణ సోమవారం వేడుకలు

**(రామ కిష్టయ్య సంగన భట్ల)**



ధర్మపురి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): దక్షిణ కాశీగా, హరిహర క్షేత్రంలో తెలుగునేలపై పేరెన్నికని, గంభీర గౌతమీ తీరాన వెలసి సనాతన సాంప్రదాయాలకు నిలయమై, పలు దేవాలయాలు సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురిలో శ్రావణ మాస సోమవార వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా జరిగాయి. శ్రావణంలో క్షేత్రంలో నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతుండగా, సోమవారం హిందువులకు పరమ పవిత్రమైనది. లోకేశ్వరుడు అభయ ఒకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసా యుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషేకించాలి. అందులకై మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమవారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. ద్వాదశ మాసాల్లో శ్రావణం, అందునా సోమవారం అత్యంత శ్రేష్ఠమైన దినం. ఈ నేపథ్యంలో శ్రావణ చివరి సోమవారం క్షేత్రం భక్తజనంతో కిటకిటలాడింది. శివకేశవుల నిలయమైన ధర్మపురిలో పర్వదిన సందర్భంగా సుదూర ప్రాంత భక్తులతో పాటు, స్థానిక సాంప్రదా యాచరణ పరులు గోదావరిలో మంగళ స్నానాలు ఆచరించి, వివిధ దేవాలయాలలో దైవ దర్శనాలు చేసుకున్నారు. గోదావరిలో నదీ పురోహితులచే సంకల్ప పూజలు చేసుకుని , దాన ధర్మాది సత్కర్మలను ఆచరించారు. శ్రావణ సోమవారం సందర్భంగా, క్షేత్రం లోని శ్రీరామలింగేశ్వర, అక్కపెల్లి రాజేశ్వర ఆలయాలలో, మార్కండేయ మందిరంలో, వాడవాడలలో గల శివ పంచాయతనాల యందు మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, సకృతావర్తన రుద్రాభిషేకాది ప్రత్యేక పూజలు, సహస్ర నామ పారాయణా కార్యక్రమాలను సాంప్రదాయ వేదోక్తరీతిలో కన్నుల పండువగా, భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ నార నరసింహ, శ్రీవేంకటేశ్వర, ఆంజనేయ, యమధర్మరాజు, వేణు గోపాల, శ్రీరామ, దత్తాత్రేయ, శ్రీసాయి బాలాజీ, గౌతమేశ్వర ఆలయాలలో అర్చకులు ప్రత్యేక అర్చనలు గావించారు. దేవస్థాన అంతర్గత శ్రీరామలింగేశ్వర ఆలయంలో, దేవస్థానం ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో, అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో, వేద పండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ శర్మ, ఆలయాల అర్చకులు దేవళ్ళ విశ్వనాథ శర్మ, శ్రావణ శాశ్వత నిధి ప్రత్యేక పూజాదులు నిర్వహి ంచారు. శ్రీ అక్కపెల్లి రాజేశ్వ రాలయంలో అర్భకులు బూస ప్రవీణ్, జన మంచి శ్రీనివాస్, వేదవిదులు రుద్రాభిషేకాలు, శాశ్వతనిధి పూజలు సంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు.

# అటవీ సిబ్బంది త్యాగాలు వృధా కానివ్వొద్దు

- వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలి
- అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచన
- ఘనంగా జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

హైదరాబాద్, సెప్టెంబర్11 : జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని హైదరబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్మారక చిహ్నం వద్ద మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, అధికారులు, సిబ్బంది పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి మాట్లాడుతూ.. అటవీ సంపదను దోచుకునే స్మగ్లర్లు, అరాచక ముఠాలకు ఎదురొడ్డి ప్రాణాలర్పించి వీరమరణం పొందిన అటవీ సిబ్బంది త్యాగాలు వృధా కానివ్వకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. విధి నిర్వహణలో అటవీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో 1984వ సంవత్సరం నుండి ఇప్పటివరకు మన రాష్ట్రంలో 22 మంది తమ అమూల్యమైన ప్రాణాలు కోల్పోవడం చాలా బాధకరమన్నారు. విధి నిర్వహణలో అశువులు బాసిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అదేవిధంగా అటవీ శాఖ ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. అటవీ సంపదను రక్షించేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అటవీ శాఖ సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని అభినందించారు. అటవీ సంపద పరిరక్షణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. భద్రాది- కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస రావు గతేడాది నవంబర్ 22న గుత్తికోయల చేతిలో ప్రాణాలు కొల్పోయారని, అడవుల సంరక్షణ కోసం ఆయన చేసిన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. శ్రీనివాస రావు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలబడిందని, సీయం కేసీఆర్ గారు మానవత దృక్పథంతో శ్రీనివాస రావు సతీమణి నాలగక్ష్మికి డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం కల్పించారని తెలిపారు. అంతేకాకుండా రూ. 50 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు ఖమ్మం జిల్లాలో 500 గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రకృతి ప్రసాదించిన వన సంపదను రేపటి మన భవిష్యత్తు, భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. అటవీ శాఖ ఆద్వర్యంలో చేపట్టిన పలు కార్యక్రమాలను వివరించారు. 2022- 2023వ సంవత్సరంలో అటవీ రక్షణలో భాగంగా అటవీ అధికారులు 79,735 కేసులను నమోదు చేసి, రూ.43.56 కోట్ల జరిమానాను విధించారు. రూ. 7.31 కోట్ల విలువ చేసే కలపను స్వాధీనం చేసుకున్నారు. 15,122 వాహనాలను జప్తు చేశారు. 12,019 అటవీ భూ ఆక్రమణ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా అటవీ ప్రాంతంలో చెట్లను నరికిన అగంతకులపై 26,408 కేసులు నమోదు చేసి రూ. 57.81 కోట్ల విలువ చేసే కలపను స్వాదీనం చేసుకున్నారు. ఇక అటవీ శాఖను బలోపేతం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం పెద్ద ఎత్తున ఉద్యోగులను, సిబ్బంది నియామకాలను ఎప్పటికప్పుడు భర్తీ చేస్తోంది. గతేడాది 1393 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల , 14 ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు ఉద్యోగాల నియామకాలకు ప్రభుత్వం అనుమతినిచ్చింది. భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. అదేవిధంగా అటవీ అధికారులు, సిబ్బందికి 2,181 వాహనాలను సమకూర్చింది. జంగిల్ బచావో- జంగిల్ బడావో నినాదం ద్వారా ఇప్పటికే ఉన్న అడవుల రక్షణతో పాటు క్షీణించిన అడవుల పునరుజ్జీవనం కొరకు ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున చర్యలు తీసుకొంటున్నాం.

prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 6



# విసి, రిజిస్ట్రార్ లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలి

- జనగామ జిల్లా విద్యార్థి జేఏసీ డిమాండ్
- నేడు కె.యూ. విద్యార్థులకు అండగా జనగామ బంద్



జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): పిహెచ్డీ ఫలితాల్లో జరిగిన అవకతవకలు ప్రశ్నించిన విద్యార్థుల పైన దాడి చేపించిన కె.యూ విసి రిజిస్ట్రార్ లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బర్తరఫ్ చేయాలి అని విద్యార్థి సంఘాల ఐకాస ఆధ్వర్యంలో జనగామ జిల్లా విద్యార్థి జేఏసీ సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. నాడు తెలంగాణ కోసం ఉద్యమ కేంద్రాలు అయిన యూనివర్సిటీ లను ప్రభుత్వం పట్టించుకోవడం కాకా పీహెచ్డీ ఫలితాల్లో పలు అనుమానాలను నివృత్తి చేయాలని ప్రశ్నించిన విద్యార్థుల పైన అక్రమంగా కేసులు పెట్టించి పరిధిలో ఉన్న పోలీసు స్టేషన్ కాకుండా టాస్కోర్స్ ఆఫీస్ కి తీసుకెళ్లడం కె.యూ విసి తాటికొండ రమేష్ చేసిన దుర్మార్గ చర్య అని అన్నారు. పోలీసులు కూడా కె.యూ. అధికారులకు వత్తాసుగా ఉంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. ప్రభుత్వం ఉన్న స్థానిక మంత్రులు ఎమ్మెల్యేలు విద్యార్థుల విషయం పైన వెంటనే స్పందించి సమస్య పరిష్కారం చేయాలని హెచ్చరించారు. 12న విద్యార్థి సంఘాల జేఏసీ చేపట్టే బంద్ ను వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు, వర్తక వాణిజ్య వ్యాపార ప్రజలు సంపూర్ణంగా మద్దత్తు పలికి విద్యార్థులకు అండగా నిలవాలి అన్నారు. కె.యూ. విసి రిజిస్ట్రార్ లకు ఎలాంటి అర్హతలు లేని వాళ్ళు కె.యూ. లో విద్య వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రవేట్ యూనివర్సిటీలకు లాభం చేసే కార్యక్రమాలలో భాగమే పీహెచ్డీ ఫలితాల్లో అవకతవకలు, విద్యార్థుల పైన దాడులు, హాస్టల్స్ మూసివేతలు తక్షణమే ప్రభుత్వం విసి రిజిస్ట్రార్ లను బర్తరఫ్ చేసి కాకతీయ యూనివర్సిటీ ని కాపాడాలని విజ్ఞప్తి చేసారు. చిలువేరు అభి గౌడ్ మాట్లాడుతూ.... నాడు, నేడు ఎప్పుడు విద్యార్థుల సమస్యల కోసం తెలంగాణ కోసం పోరాటం చేసింది విద్యార్థులు అలాంటిది విద్యార్థులను విసి రమేష్ రిజిస్ట్రార్ విద్యార్థుల మీద దాడి చేపించడం దుర్మార్గం అన్నారు. సిగ్గు, శరం ఉంటే తక్షణమే రాజీనామా చేసి యూనివర్సిటీ వదిలి వెళ్ళాలి అని హెచ్చరించారు. అర్హతలు లేని విసి ని రిజిస్ట్రార్ గా పెట్టిన ప్రభుత్వ పెద్దలు తక్షణమే తప్పించి విద్యార్థుల పక్షం నిలపడి యూనివర్సిటీ ని కాపాడాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థి జేఏసీ నాయకులు పిట్టల సురేష్ న్సుయి, జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్, ఎంఎస్ఎఫ్ మహేష్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జివిఎస్ అనిల్ చౌహన్ వెంకటేష్ నాయక్, బిసి ఐక్యవేదిక కన్వీనర్ ఆసర్ల సుభాష్ మాల మహానాడు విద్యార్థి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అఖిల్ మాల నాయకులు దినేష్ రాజు, మన్విత్, ఈశ్వర్ సాయి, అర్జున్, తదితర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పని చేసిన అధికారులు

(మొదటిపేజీ తరువాయి)

గుర్తు చేశారు. దశాబ్ది తెలంగాణలో ఆ సంకల్పం ఫలితాలు చూస్తున్నామని తెలిపారు. అడవుల పునరుద్ధరణ, పచ్చదనం పెంపుకోసం ప్రభుత్వం చేపట్టిన హరితహారం కార్యక్రమానికి అన్నివర్గాల మద్దతు లభించటంతో ఇవాళ అద్భుతమైన ఫలితాలను చూస్తున్నామని సీఎం పేర్కొన్నారు. హైదరాబాద్ లాంటి కాంక్రీట్ కీకారణ్యంలో కూడా ఊహించనంత పచ్చదనం పెరగడంతో అంతర్జాతీయ ఉద్యానవన ఉత్పత్తిదారుల సంఘం అందించే వరల్డ్ గ్రీన్ సిటీ అవార్డ్ హైదరాబాద్‌కు దక్కిందని కేసీఆర్ పేర్కొన్నారు. అభివృద్ధి ఎంత సాధించినా.. సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా.. ప్రకృతి పరిరక్షణ మన ప్రాథమిక ధ్యేయమని సీఎం స్పష్టం చేశారు. పర్యావరణపరంగా తగిన రక్షణ చర్యలు చేపట్టని ఫలితమే గ్లోబల్ వార్మింగ్ రూపంలో చూస్తున్నామని అన్నారు. మనతో పాటు భవిష్యత్ తరాలూ పుడమిపై జీవించే హక్కును కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈ దిశగా అటవీ శాఖ చేస్తున్న ప్రయత్నాలు



ప్రశంసనీయమని.. హరిత తెలంగాణ కోసం లక్షిత పచ్చదనం 33 శాతం సాధించే దాకా కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే అటవీ రక్షణ కోసం కార్యదీక్షతో పని చేసిన అధికారులు, సిబ్బంది.. 22 మంది విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారన్న సీఎం కేసీఆర్.. వారి అంకితభావం మనందరికీ స్ఫూర్తి దాయకమని చెప్పారు. అడవుల రక్షణ కోసం ఆత్మార్పణం చేసిన అమరులకు హృదయ పూర్వక శ్రద్ధాంజలి ఘటించారు. వారి ఆశయాలు సజీవంగా ఉండాలంటే.. ప్రభుత్వం అమలు చేస్తున్న జంగల్ బచావో-జంగల్ బడావో నినాదాన్ని చిత్తశుద్ధితో మనం అమలు చేయాలని, సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆ దిశగా ప్రతిజ్ఞ తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు.

## అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ నిరవధిక సమ్మె



గొల్లపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): గొల్లపల్లి మండల కేంద్రంలో కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎదుట సోమవారం అంగన్ వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ వారి సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరవధిక సమ్మె అంగన్వాడి ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలి. కనీస వేతనంగా 26 వేల రూపాయలు చెల్లించాలి. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70 వేల మంది అంగన్వాడి ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇందులో వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని, అయినా వీరికి కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర చట్టబద్ధ సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ కల్పించలేదు. దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు చాలా నష్టపోతున్నారు. కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటిట్యూడ్ చెల్లిస్తున్నారు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి సౌకర్యాలు అంగన్వాడీ ఉద్యోగులకు కల్పించడం లేదని 2018 అక్టోబర్ లో కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి టీచర్లకు 1500 లు, హెల్పర్లకు 750 లు, మినీ వర్కర్లకు 1250 లు కేంద్ర ప్రభుత్వం పెంచిన రాష్ట్ర ప్రభుత్వం ఏరియర్స్ తో సహా చెల్లించాల్సి ఉందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంగన్వాడీ టీచర్లను ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని మండిపడ్డారు. అంగన్వాడి టీచర్స్ మరియు హెల్పర్స్,జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండలలోని అన్ని గ్రామాల అంగన్వాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల దీక్ష

### మద్దతు తెలిపిన డా. బోగ శ్రావణి



జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): జిల్లా కేంద్రంలోని స్థానిక తాసిల్ చౌరస్తా వద్ద ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి. మహిళా ఉద్యోగులందరికీ 108 రోజుల వేతనాలతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.... కరోనా వంటి కష్ట కాలంలో వాళ్ల కుటుంబాలను సైతం పక్కనపెట్టి ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని చెప్పి పనిచేసిన వాళ్లు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు. ఈరోజు ఆ ఉద్యోగులకే భరోసా లేకుండా పోయింది. ఆనాడు తెలంగాణ ఉద్యమ టైం లో కాంటాక్ట్ వ్యవస్థ అనేది లేకుండా చేస్తామని చెప్పినా కేసీఆర్ . కానీ ఇప్పుడు ఏ ప్రభుత్వరంగ సంస్థలో చూసిన కాంటాక్ట్ వ్యవస్థ అనేది నడుస్తా ఉంది అన్నారు. రోజు కష్టపడి పనిచేస్తున్న ఈ కాంట్రాక్టు ఉద్యోగులకు ఉద్యోగ భద్రత అనేది లేదు రెగ్యులరైజేషన్ అనేది లేదు సమాన పనికి సమాన వేతనం కూడా అందడం లేదన్నారు. హర్యానా, మణిపూర్, హిమాచల్, రాజస్థాన్, ఒడిస్సా వంటి రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందర్నీ పర్మినెంట్ చేశారు కానీ మన రాష్ట్రంలో ఇంతవరకు ఎందుకు చేయలేదు. వెంటనే ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజేషన్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తి అనిల్ కుమార్, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల వరుణ్ కుమార్, జగిత్యాల రూరల్ మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు పత్తి రామేశ్వరి, గంగరాజు మరియు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# మానకొండూరులో కారు... బేజారు....

### హస్తం గూటికి బిఆర్ఎస్ నేతలు



మానకొండూరు సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన తిమ్మాపూర్ మండల బి.ఆర్.ఎస్ నాయకులు మానకొండూరు నియోజకవర్గం తిమ్మాపూర్ మండలానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గోగూరి నరసింహారెడ్డి తో పాటు పలువురు నేతలు నేడు హైదరాబాదులోని రేవంత్ రెడ్డి నివాసంలో కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసి, 2001 నుండి టిఆర్ఎస్ పార్టీ జెండా మోసి, మండల పార్టీ అధ్యక్షునిగా ఊరురా జెండా గద్దెలు నిర్మించి, మండలంలో పార్టీని గ్రామ గ్రామాన తీసుకెళ్లి తెరాస పార్టీ బలోపేతం కోసం క్రియాశీలకంగా పనిచేసి నిరంతరం శ్రమించిన నాయకుడు గోగూరి నర్సింహ రెడ్డి గారు, వీరు టిఆర్ఎస్ పార్టీలో గత ఐదు సంవత్సరాలుగా ఎటువంటి ఆదరణ లేకుండా కనీసం గౌరవం లేకుండా అనేక అవమానాలకు గురై ఆ అవమానాలు తట్టుకోలేక నేడు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, 2009లో ఓరుగంటి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పుడు గాని 2014లో రసమయి బాలకిషన్ గారిని మొదటిసారి నియోజకవర్గానికి తీసుకువచ్చి గ్రామంలోని ప్రతి ఇంటికి రసమయిని పరిచయం చేసి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ ను గెలిపించాలని ప్రచారం చేసిన వ్యక్తి, నేడు రసమయి బాలకిషన్ ఈ స్థానంలో ఉండడానికి ప్రధాన కారకులైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో మొట్టమొదటి కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన గోగూరి నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారిని కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్నామని అన్నారు, ఉద్యమ నేతలను కాంగ్రెస్ పార్టీ కడుపున పెట్టుకొని చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీలో వారికి సముచితమైన స్థానం కల్పించి గౌరవిస్తామని అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గోగూరి నరసింహారెడ్డి తో పాటు బుదారపు శ్రీనివాస్, కాల్వ మల్లేశం, దావ రాంరెడ్డి, కొత్త రాజిరెడ్డి, కొండల్ రావు సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చిన్నకొమురయ్య, పర్శరాములు, శ్యాంసుందర్ రెడ్డి మరియు 200 మంది కార్యకర్తలు ఉన్నారు.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్





జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఈ నెల 18వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు, మిలాద్- ఉన్-నబి పండుగలకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డిఎస్పీలు, సి.ఐ. లు అన్ని పోలిస్టేషన్ ల ఎస్.ఐ లతో ఈరోజు జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.... రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ వేడుకలను ప్రజలు శాంతియుతంగా, ఘనంగా జరుపుకోవాలన్నారు. గణేష్ ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే స్పీకర్లను వినియోగించాలన్నారు. మండపాల్లో డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. గణేష్ మండపంలో రోజంతా కనీసం ఇద్దరు వాలంటీర్ లు తప్పనిసరిగా ఉండే విధంగా నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలని, భక్తుల సందర్శనను దృష్టిలో వుంచుకుని మండపాలలో క్యూలైన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. మండపాల్లో షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యత గల వైర్లను ఉపయోగించేలా చొరవ తీసుకోవాలని, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం చేస్తారని తెలిపారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభాయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైన పోలీసులతో బందోబస్తు, నిమజ్జనోత్సవానికి అవసరమైన పోలీస్ బందోబస్తు, స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు గణేశ్ ఉత్సవాలను ఘనంగా, శాంతియుతంగా జరుపుకోవాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వదంతులను ప్రజలు నమ్మవద్దన్నారు. సోషల్ మీడియా తప్పుడు పోస్టులపై నిఘా ఉంచామని.. తప్పుడు వదంతులు వ్యాప్తి చేసే వారి మీద చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ప్రభాకర రావు, డి ఎస్పీలు రవీంద్ర కుమార్ వెంకటస్వామి, రవీంద్ర రెడ్డి, రఘు చందర్, డి.వి రంగారెడ్డి , ఎస్ బి, సిసిఎస్ ఐటీ కోర్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు, సి.ఐ లు, ఎస్.ఐ. లు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మహాదేవపూర్ సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే మహాదేవపూర్ పలిమేల మండల పరిధిలోని గ్రామాల ప్రజలు అకాల వర్షాల కారణంగా విషజ్వరాల బారిన పడుతున్నందున పేషెంట్లను పరామర్శించి సరేనా వైద్యం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. హాస్పిటల్ మొత్తం సానిటైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు హాస్పిటల్లో డాక్టర్ల కొరత ఉన్నందున జిల్లా కలెక్టర్ డిఎం హెచ్ఓ మాట్లాడి డాక్టర్లను భర్తీ చేయాలని కోరారు. అనంతరం త్వరలో ఓపెన్ చేయబోతున్న డయాలసిస్ సెంటర్ ని సందర్శించారు. డయాలసిస్ సెంటర్ ని త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

## వ్యాధి బారిన పడిన బాలుడుఆర్థిక సహాయం



స్టేషన్ ఘన్ పూర్ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు) : ధర్మసాగర్ మండల పరిధిలోని రేపాకపల్లి గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ ఇమ్మడి రాధిక కృష్ణం రాజుల కుమారుని లుకేమియా వ్యాధి చికిత్స కొరకు టిపిసిసి ప్రధాన కార్య దర్శి స్టేషన్ ఘనపూర్ ఇన్చార్జి సింగ పురం ఇందిర ఆర్థిక సాయం అందజే సారు. అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసు కొని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పా రు. కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు సుభాష్ రెడ్డి, మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్, పిఎసిఎస్ డైరెక్టర్ లెనిన్, మండల ఉపాధ్యక్షులు వక్కల రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కందుకూరి సుధాకర్, సీనియర్ నాయకులు అడిగోప్పల రాజేష్, కందుకూరి కరం, కందుకూరి చిత్తరంజన్ దాస్, యువజన నాయకులు, పాల్గొన్నారు.

## మీడియాపై దాడి ప్రజాస్వామ్యంపై దాడి

### ముంబాయి న్యూస్ చానల్ ఎడిటర్ పై కేసు



ముంబై సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ముంబైలోని అధికార బీజేపీ నేత కిరీట్ సోమయ్యకు సంబంధించిన అభ్యంతరకర వీడియో టేప్‌ను ప్రసారం చేసినందుకు "డెమోక్రటిక్ న్యూస్ ఛానెల్" ఎడిటర్ కమలేష్ సుతార్ పై పోలీసు కేసు నమోదు చేశారు. ఐతే ఈ ఘటన మీడియా స్వేచ్ఛపై దాడిగా, ప్రజాస్వామ్యంపై దాడిగా గుర్తిస్తున్నామని సెక్యులర్ మూవ్‌మెంట్ (ఎస్.ఎం) మహారాష్ట్ర అధ్యక్షుడు భారత్ షెల్కే ఆరోపించారు. ముంబై ఆజాద్ మైదానలో సెక్యులర్ మూవ్మెంట్, సెక్యులర్ ఆర్ట్ మూవ్మెంట్ సంయుక్తంగా కార్యక్రమం నిర్వహించారు. మణిపూర్, ముంబైలో జర్నలిస్టులపై నమోదు చేసిన నేరాలను రద్దు చేయాలని వక్తలు కోరారు. అరెస్ట్ చేసిన విలేకరులకు న్యాయం జరిగేలా రాష్ట్ర గవర్నర్‌కు వినతి పత్రం ఇవ్వనున్నామని తెల్పారు. ప్రదర్శనలో ఎస్.ఎం ముంబై అధ్యక్షుడు ప్రకాష్ హివాలే, ఆర్గనైజర్ గౌతమ్ సాంగ్లే, కార్యదర్శి వినోద్ షిండే, సెక్యూలర్ ఆర్ట్ మూవ్మెంట్ కళాకారులు ఫాసిస్టు రాజ్యం నొక్కుతున్న మీడియా గొంతునునొక్కడాన్ని, వ్యతిరేకిస్తూ తమ ఆర్ట్ చే బ్యానర్లపై బొమ్మలు గీసి తీవ్ర ఆక్రోశం ప్రదర్శించారు.

## ఆశా వర్కర్లను ముందస్తుగా అరెస్టు చేసిన ఎల్కతుర్తి పోలీసులు



ఎల్కతుర్తి సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హక్కుల సాధన కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చలో హైదరాబాదుకు తరలి వెళుతున్న ఆశా కార్యకర్తలను ఎల్కతుర్తి పోలీసులు సోమవారం ఉదయం ముందస్తుగా అరెస్టు చేశారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి తో పాటు గోపాల్పూర్ పీహెచ్సీల పరిధిలోని ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారికి బిజెపి మండల అధ్యక్షుడు కుడుతాడి చిరంజీవి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అంబాల స్వరూప జిల్లా అధ్యక్షురాలు లోకిని సరూప సంఘీభావము ప్రకటించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.... పనికి తగిన వేతనము ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో గోపాల్పూర్, ఎల్కతుర్తి, పీహెచ్సీ పరిధిలోని ఆశా వర్కర్లు ఇసంపల్లి రజిత, జంపాల రాధిక, జంపాల రమ, కేంసారపు సంధ్య, అంబాల సురేఖ, ఎండి హసీనా, కొత్తకొండ నీరజ, స్వర్గం నర్మద, కడారి శ్రీలత, పైసా శైలజ, గొట్టే శారద, ఎర్రోళ్ల రాజేశ్వరి, కావ్యంపల్లి కవిత, ఆరేపల్లి రాధిక, పోలు భాగ్యలక్ష్మి, ఐరెడ్డి కవిత, జూపాక లత, ములుగు దేవేంద్ర ,మొక్క సునంద, కర్రే సరూప ఉన్నారు.

## ఆశా కార్యకర్తల ధర్నా విజయవంతం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజా మంటలు): ఛలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్లిన "ఆశా"లందర్నీ అరెస్టు చేసినప్పటికిని, ఆశా కార్యకర్తల నిరసన కార్యక్రమం విజయవంతమైంది. ఆశా కార్యకర్తల ప్రధాన డిమాండ్లు అర్హులైన వారిని ఏఎన్ఎంగా గుర్తించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, నెలకు 26 వేల జీతం ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల ఆశా కార్యకర్తలు గజ్జెల పద్మ, బొడ్డు రాణి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూర్ లో "ఆశా" ల అరెస్టు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కారం కోసం "ఛలో హైదరాబాద్ ధర్నా" కు వెళుతుంటే మండలంలోని 15 ఆశా వర్కర్లను అరెస్ట్ చేసినట్లు ములుకనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. హైదరాబాద్ లో కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా పిలుపులో భాగంగా ఆశాలు వెళుతుంటే అందరినీ అదుపులోకి తీసుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిక్స్ వేతనం ప్రమాద బీమా సౌకర్యం కల్పించి ఇండ్ల స్థలాలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతుంటే అరెస్టు చేయడం అన్యాయమని వాపోయారు.

prajamantalau daily pages (12-09)_vijayatha pages (11-01) dummy pages 1,2 pages.qxd 9/11/2023 2:37 PM Page 7



## మహిళ అదృశ్యం



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): మండలంలోని రసూల్ పల్లి గ్రామానికి చెందిన ముక్కెర కనకయ్య భార్య వినోద (45) గత పది సం.ల నుండి సికింద్రాబాద్‌లోని బోయినపల్లిలో తన చిన్నకొడుకుతో కలసి నివసిస్తున్నారు. పెద్ద కొడుకు ముక్కెర అరుణ్ రసూల్ పల్లె గ్రామంలో వ్యవసాయం చేస్తూ జీవించుచున్నాడు.6 న, పోచమ్మ తల్లి బోనాల సందర్భ ంగా తన తల్లిని పిలవగా ఆమె 5 తారీకున సికింద్రాబాద్ నుంచి రసూల్ పల్లికి బస్సులో వస్తుంది.తిరిగి 9న,రసుల్‌పల్లి నుండి హైదరాబాదు వెళ్ళుటకు మల్లారం గ్రామంలో తన పెద్ద కొడుకు ఉదయం 10గంటలకు మల్లారంలో సిద్దిపేట ఆర్టీసీ బస్సు ఎక్కించగా తన తల్లి ఇంత వరకు హైదరాబాద్ చేరుకోలేదని తన తండ్రి తన పెద్ద కొడుకుకి తెలియజేశాడు. భర్త ముక్కెర కనకయ్యఇచ్చిన ఫిర్యాదు మేరకు ముల్కనూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీరభద్ర స్వాములకు అన్నదానం చేసిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్



భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం కొత్తకొండలో వీరభద్ర నక్షత్ర దీక్ష మాల వేసుకున్న స్వాములకు దర్శన నిమిత్తం వచ్చిన భక్తులకు అన్నదానాన్ని ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామాల సునీత దంపతులు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం స్వాములకు అల్పాహారం దేవాలయంలో పనిచేస్తున్న కొండూరి రవీందర్, భార్గవి కుటుంబ సభ్యులు స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వామి రాంబాబు మాట్లాడుతూ అన్నదానము వలన విశేష ఫలితము, సకల ఐశ్వర్యములు, ఆయురారోగ్యాలు కలుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాణాధికారి పి. కిషన్ రావు, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, ధర్మకర్తల మండలి అసిస్టెంట్ కమిషనర్ దంపతులకు దేవస్థానం తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 13న మండల సర్వసభ్య సమావేశం




భీమదేవరపల్లి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఈనెల 13న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించ బడుతుందని ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం ఎంపీపీ జక్కుల అనిత రమేష్ యాదవ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులతో పాటు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ సమగ్ర శిక్ష జేఏసీ కమిటీ



జగిత్యాల సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు తెలంగాణ సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష అభియాన్ లో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించి, వేతన పే స్కేల్ అమలు చేయాలని గౌరవ శాసనసభ్యులకి వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అధ్యక్షులు బర్ల నారాయణ, జనరల్ సెక్రెటరీ కుడుకల రవీందర్, గౌరవాధ్యక్షులు అనుమల్ల శ్రీనివాస్, ట్రెజరీరవి,ఉపాధ్యక్షులురమేష్, అంజయ్య, శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నాలా నిర్మించినా తప్పని 'వరద కష్టాలు'

### బాధితులకు పుడ్డును అందించిన కాంగ్రెస్ శ్రేణులు



సనత్ నగర్ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): సనత్ నగర్ నియోజకవర్గం లోని బేగంపేట్ డివిజన్ లోని బ్రాహ్మణ వాడి బస్తీ వరద బాధిత ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వరద బాధితులకు ఆహారం అందచేశారు. సోమవారం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు ఆహారం, తదితర వస్తు సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.... ఎంతో ఖర్చు చేసి నాలా నిర్మాణం చేసినప్పటికీ బస్తీలో మాత్రం వరదలు వచ్చాయని, ఇందుకు కారణం పనుల్లో చోటు చేసుకున్న అవినీతి అని ఆరోపించారు. బస్తీలో వరదలతో ఇంట్లోని అన్ని నిత్యవసరాలు కోల్పోయిన వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం కాంగ్రెస్ పాలనతోనే సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

# కీర్తి పురస్కారం అందుకున్న "సంగన భట్ల చిన్న రామకిష్టయ్య"

**రామ కిష్టయ్య సంగన భట్ల**

**(9440595494)**



ధర్మపురి సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): ప్రముఖ కవి, రచయిత, రంగస్థల నటులు, ఆకాశవాణి గాయకులు, పలు అవార్డుల గ్రహీత సంగన భట్ల చిన్న రామ కిష్టయ్య పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం అందుకున్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీ ఏడాది వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసిన ప్రముఖులను 'కీర్తి పురస్కారా'లతో సత్కరిస్తోంది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్ రావు అధ్యక్షతన ఏర్పాటైన సంఘం రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను ఈ పురస్కారాలకు ఎంపిక చేయగా అందులో బాల సాహిత్యానికి విశేష కృషి చేస్తున్న చిన్న రామ కిష్టయ్య ఎంపిక అయినారు. 15-06-1959 న ధర్మపురి క్షేత్రంలో సంగనభట్ల వంశంలో దామోదర, పాపయ్య దంపతులకు జన్మించిన రామ కిష్టయ్య...తెలుగు ఉపాధ్యా యునిగా పనిచేసి 2017 సంవత్సరంలో పదవీ విరమణ పొందగా, 2 శతకాలు, 3 బాలల కథా పుస్తకాలు ప్రచురించారు. మరో 2 ముద్రణలో ఉన్నాయి. ఆయన 600 పైన బాలల కథలు ఇప్పటి వరకు చందమామ మొదలుకొని 30 పత్రికలలో ప్రచురితమైనాయి. మారిన కాలం" రేడియో నాటిక ఆకాశవాణి ఆదిలాబాద్ కేంద్రం ద్వారా 30 సంవత్సరాల క్రితం ప్రసారం కావడం జరిగింది. 1990 సంవత్సరం నుండి సాహిత్య రంగంలో అడుగు పెట్టారు. 2001సంవత్సరం నుండి పిల్లల కథలు వ్రాస్తున్నారు. చందమామ, బాలమిత్ర కథలే ఆయనకు స్ఫూర్తి. ఇంతవరకు 600 వరకు పిల్లల కథలు వ్రాశారు. వాటిలో ఇప్పటి వరకు 500 పిల్లల కథలు, 30 ప్రసిద్ధ...చందమామ, బాలమిత్ర, బుజ్జాయి, ఆటవిడుపు, చంద్రబాల, ఈనాడు, బాల భారతం, సాక్షి , తెలుగు విద్యార్థి, వెలుగు , బాల బాట, ప్రజా శక్తి, మన తెలంగాణ, మొలక, నవ తెలంగాణ, విశాలాంధ్ర, ప్రజా మంటలు, సూర్య, వార్త , ఉదయం మెట్రో, నేటి నిజం, సప్తగిరి, సహరి, నాని, ఆంధ్ర జ్యోతి, హాస్యానందం, మయూఖ, నమస్తే తెలంగాణ, దిక్సూచి మొదలైన మాస, వార, దిన పత్రికలలో ప్రచురితమైనవి. ఇంకా ప్రచురింపబడుతూనే ఉన్నాయి. 1989-90 సంవత్సరం లో ఆయన చే రచింపబడిన 6 తెలుగు సాహిత్య వ్యాసాలు స్రవంతి సాహిత్య మాస పత్రికలో , అనేక కవితలు ఈనాడు దినపత్రికలో ప్రచురితమైనవి. కంది శంకరయ్య శంకరాభరణం గ్రూప్ లో వారు ఇచ్చిన సమస్యలకు పలు పద్య సమస్యా పూరణలు వివిధ ఛందస్సులలో గావించారు. ఉపాధ్యాయునిగా పురస్కారం తో పాటు పలు అవార్డులు అందుకున్నారు.

కవిగా, బాల సాహిత్య రచయితగా రామకృష్ణ శతకము, నీతి శతకం మే, 2012బీ పక్షి సాక్ష్యం, పిల్లల కథలు అక్టోబర్ 2017బీ నృహరీ శతకం, భక్తి శతకం ఏప్రిల్, 2018బీ బాలల నీతి కథలు. పిల్లల కథలు మే, 2019 (9వ భాగం)బీ బాలల నీతి కథలు. పిల్లల కథలు. మే, 2019 (10వ భాగం)బీ చేప నవ్వింది (వివిధ పత్రికలలో ప్రచురించిన 40 బాలల కథలు), జనవరి' 2022 ప్రచురితం అయ్యాయి. గతంలో పలు పురస్కారాలను పండించిన నేపథ్యం ఆయనకు ఉంది. రామ కిష్టయ్య, రంగినేని ట్రస్టు, సిరిసిల్ల వారిచే 2019వ సంవత్సరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున బాల సాహిత్యంలో ప్రతిభా పురస్కారం, పెందోట జాతీయ బాల సాహిత్య పురస్కారం, శ్రీవాణి సాహిత్య పరిషత్ , సిద్దిపేట -2019, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా 2011లో జిల్లా కలెక్టర్ చే సత్కారం, జైశెట్టి రమణయ్య ట్రస్టు జగిత్యాల వారిచే 1997 సంవత్సరంలో ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కారం, ప్రపంచ తెలుగు మహాసభలు, 2017లో బాల సాహిత్య రచయితగా ఆనాటి నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు కల్వకుంట్ల కవితచే సత్కారం, లైన్స్ క్లబ్, ధర్మపురి వారిచే 2021లో బాలసాహిత్య రచయితగా సత్కారం, కాళోజీ జయంతి సందర్భంగా తేది 09-09-21 నాడు జడ్పీ పాఠశాల, ధర్మపురి వారిచే బాలసాహితీ రచయిత గా సత్కారం, ఫిబ్రవరి '2022 లో నారంశెట్టి బాల సాహిత్య పీఠం, పార్వతీపురం జిల్లా విజయ నగరం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వారిచే "బాలల నీతి కథలు "పుస్తక రచయితగా ప్రశంసా పత్రంతో పాటు సత్కారం. మార్చి 2022లో శ్రావణి సామాజిక సాహితీ సాంస్కృతిక సమాఖ్య, జగిత్యాల వారిచే బాలసాహిత్యం లో విశిష్ట సేవలకు గాను శుభకృత్ ఉగాది ప్రతిభా పురస్కారం, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం, ధర్మపురి వారిచే బాలసాహిత్య కృషికి గుర్తింపుగా ఏప్రిల్ 2022 ఉగాది పురస్కారం (తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ చే ప్రదానం.) ఇంకా అనేక సత్కారాలు, పురస్కారాలు, ప్రశంసా పత్రాలు ఆయన సొంతం చేసుకున్నారు. సోమవారం తెలుగు విశ్వ విద్యాలయంలో వైస్ చాన్సలర్ తంగెడ కిషన్ రావు అధ్యక్షతన, శాంత బయోటెక్ వ్యవస్థాపకులు డాక్టర్ కె. వర ప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమంలో చిన్న రామ కిష్టయ్య పురస్కారం అందుకున్నారు.

# తెలంగాణ పోరాట సర్వ హక్కులు సిపిఐ కే

- వారోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో చాడా
- హిందూ, ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం
- రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచిన కేసీఆర్



జనగామ సెప్టెంబర్ 11 (ప్రజామంటలు): తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ మేమే అని ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంఎల్ఎ చాడా వెంకట్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు సోమవారం జనగామలోని నల్లా నర్సింహులు విగ్రహం వద్ద ప్రారంభం అయ్యాయి. తెలంగాణ టైగర్, పోరాట యోధుడు నల్లా నర్సింహులు విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మాజీ ఎంఎల్ఎ, సీపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అధ్యక్షత వహించగా చాడా వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూఖలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ 10 లక్షల ఎకరాల భూముల్ని పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంత పోరాటం జరగలేదని, ఇంక పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు. రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ తాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుండన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని ప్రశ్నించారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. ఈ నెల 17న హెూం మంత్రి అమిత్ షా ఒకవైపు సోనియా గాంధీ మరో వైపు సభలు జరపడం సిగ్గుచేటన్నారు. వారికి ఏం హక్కుందని సభలు జరుపుతున్నారని దాదా వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. ఆనాడు జనగామ ప్రాంతం చిత్రహింసలకు గురైందని, దొడ్డి కొమురయ్య, సాకలి అయిలమ్మలు ఆ పోరాటంలో చనిపోయారన్నారు. కడవెండి, బైరాన్ పల్లి, కూటిగలు, ధర్మారం, పరకాల అనేక గ్రామాల మీద పడి రజాకార్లు దోపిడి చేసి కర్కషంగా మనుషుల మాన, ప్రాణాలు తీశారన్నారు. ఆ త్యాగాలను పాలకులు గుర్తించడం లేదని, సాయుధ పోరాటం లేకుండా తెలంగాణ మరో పాకిస్తాన్ అయ్యేదన్న కేసీఆర్ ఎందుకు నాయకుల త్యాగాలు గుర్తించడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలి అన్నారు.

### కుర్చి కోసమే పాకులాడుతున్న కేసీఆర్

### తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

ముఖ్యమంత్రి కేసీఆర్ తన కుర్చి కోసమే పాకులాడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు మండిపడ్డారు. త్యాగాల పునాదుల మీద తెలంగాణ ఏర్పడిందని, అందులో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో విరోచితమైందన్నారు. విగ్రహాలు ట్యాంక్ బండ్ పెడితే ఏమైందని ప్రశ్నించారు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న రోషయ్యను విమర్శించిన కేసీఆర్ ఇప్పుడు తెలంగాణ విమోచన దినాన్ని అధికారికంగా ఎందుకు నిర్వయించడం లేదని, అధికారంలో ఉన్నామనే నిర్వయించడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయనకు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జనగామలో ప్రారంభించగా ఇక్కడ నుండి దేవరుప్పుల మండలం కామారెడ్డికి. చేరుకొని అక్కడ బందగి స్మూపం వద్ద నివాళ్లు అర్పించారు. అనంతరం ధర్మారం గ్రామంలో రానునాయక్ విగ్రహానికి పూలమాల వేశారు. అక్కడి నుండి పాలకుర్తి గ్రామానికి చేరుకొని చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు సాకలి అయిలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించడంతో పాటు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, కార్యదర్శివర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి కార్యదర్శి చొప్పరి సోమయ్య, జిల్లా సమితి సభ్యులు కావటి యాదగిరి, పాతూరి ప్రశాంత్, చింతకింది అరుణ. కేమిడి మల్లయ్య, రామకూర యాకుబ్ చల్లోజు మల్లేశం, గుండి స్వామి, సఖి తదితరులు పాల్గొన్నారు.

### చాడా సమక్షంలో పలువురి చేరిక:

చాడా వెంకటరెడ్డి సమక్షంలో పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య ఆధ్వర్యంలో పలువురు సిపిఐలో చేరారు. జోగు వర్మరాములు, నత్తమ్మ, పసునూరి పెద్దరాములు, గడ్డము, దండంపల్లి అజయ్ పాటు సుమారు 50 మంది వివిధ పార్టీల నుండి చేరారు. వారికి చాడా వెంకటరెడ్డి సిపిఐ జెండా మెడలో వేసి స్వాగతం పలికారు.

## సుప్రీంకోర్టు న్యాయవాది దారుణ హత్య..

(మొదటిపేజీ తరువాయి)

బాత్‌రూమ్‌లో శనివారం లభ్యమైంది. మరోవైపు ఆమె భర్త నితిన్ నాథ్ సిన్హా గత రెండు రోజులుగా కనిపించకుండా పోయాడు. దీంతో పోలీసులు అతని ఫోన్ కాల్స్ ట్రాక్ చేసి ఈ రోజు అరెస్ట్ చేశారు. గత రెండు రోజులుగా నితిన్ నాథ్ సిన్హా బంగ్లా స్టోర్ రూమ్‌లోనే దాక్కున్నట్లు సమాచారం. గడచిన రెండు రోజులుగా న్యాయవాది రేణు సిన్హా సోదరుడు ఆమెకు ఫోన్ కాల్ చేసినా సమాధానం ఇవ్వకపోవడంతో పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు రేణు సిన్హా నివాసం ఉంటోన్న బంగ్లా వద్దకు చేరుకుని సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో బాత్‌రూంలో ఆమె మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆమె భర్త కనిపించకుండా పోవడంతో న్యాయవాది రేణు సిన్హా భర్తే ఆమెను హత్య చేసి ఉంటాడని సోదరుడు ఆరోపించాడు. ఈ దారుణ ఘటన శనివారం (సెప్టెంబర్ 9) వెలుగు చూసింది.మృతురాలి భర్త కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. దీంతో పోలీసులు సిన్హా ఫోన్‌ను ట్రాక్ చేయగా వారు నివాసం ఉంటోన్న బంగ్లాను చూపింది. పోలీసులు మరోమారు బంగ్లా మొత్తం వెదకగా స్టోర్ రూమ్‌లో దాక్కున్న నితిన్ నాథ్ సిన్హాను గుర్తించి అరెస్ట్ చేశారు. తమ బంగ్లాను విక్రయించే విషయంలో భార్యాభర్తల మధ్య తలెత్తిన విభేదాలే న్యాయవాది హత్యకు దారితీనట్లు పోలీసులు మీడియాకు తెలిపారు. న్యాయవాది రేణు సిన్హా తాను నివాసం ఉంటోన్న బంగ్లాను విక్రయించాలని భావించారు. దీనిలో భాగంగా కొనుగోలుదారు నుంచి నగదును కూడా తీసుకున్నారు. అయితే బంగ్లాను అమ్మడం ఆమె భర్త నితిన్ నాథ్ సిన్హాకు ఇష్టం లేదు. ఈ వ్యవహారం దంపతుల మధ్య వివాదానికి దారితీసింది. ఈ క్రమంలోనే భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని, అందువల్లనే భార్యను హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కథాబలం ఉన్న పాత్రలే ఎంచుకుంటా

### తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ

తెలుగమ్మాయి శోభితా ధూళిపాళ ఇటు దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ చక్కని అవకాశాలు అందుకుంటూ కథానాయికగా రాణిస్తోంది. అంతే కాదు వెబ్, టీవీ సిరీస్‌లతోనూ మెప్పిస్తోంది. ఈ ఏడాది 'పొన్నియన్ సెల్వన్-2'తో అలరించిన ఆమె ప్రస్తుతం బాలీవుడ్‌లో ఓ సినిమాతోపాటు అమెరికన్ చిత్రంతో బిజీగా ఉంది. అలాగే 'మేడ్ ఇన్ హెవెన్' సిరీస్‌తో అలరిస్తోంది. ఈ సందర్భంగా ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది. నటి అనే బాధ్యతను భుజాన వేసుకున్నాక ఫలానా పాత్రలే చేస్తానంటే కుదరదు. నాకొచ్చిన అవకాశాల్లోంచి మంచి పాత్రల్ని ఎంచుకుంటున్నా. వందశాతం మనసు పెట్టి పని చేస్తున్నా. 'ఎప్పుడూ తెరపై కనిపించాలి. నాకు చేతి నిండా పని ఉండాలి.. అనే ఉద్దేశంతో ఏ పాత్ర పడితే అది చేయను. నాకున్న అభిరుచుల మేరకు, ఇష్టాలను దృష్టిలో పెట్టుకుని వచ్చిన అవకాశాల్లోంచి మంచి పాత్రలు ఎంచుకుంటానని చెప్పుకొచ్చారు. కమర్షియల్‌గా సక్సెస్ అయిన జోయా అక్తర్ 'మేడ్ ఇన్ హెవెన్-2'లో ప్రధాన పాత్ర నాకివ్వడం ఇప్పటికీ నమ్మలేకపోతున్నా. అలాగే మణిరత్నం సర్ 'పొన్నియిన్ సెల్వన్'లో మంచి ప్రాధాన్యం ఉన్న వాణతి పాత్రనిచ్చారు. నాలో ఉన్న ప్రతిభ గుర్తించే ఈ అవకాశం నా చెంతకు వచ్చిందనుకుంటున్నాను. 'మేడ్ ఇన్ హెవెన్ 2'లోని తార పాత్ర నా జీవితానికి దగ్గరగా ఉంటుంది. మూడేళ్లుగా తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో భిన్నమైన పాత్రలు పోషించా. నా పనితీరు దర్శకనిర్మాతతతోపాటు ప్రేక్షకులకు నచ్చిందనే భావిస్తున్నాను. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను కాబట్టే వాళ్లు నన్ను మళ్లీ ఆదరిస్తున్నారు. అందుకే మంచి పాత్రలు ఎంచుకుంటున్నా. 'డాన్ 3' చిత్రంలో కథానాయికగా ఎంపికయ్యావా?' అని చాలామంది అడుగుతున్నారు. 'డాన్' ఒక క్లాసిక్ సినిమా. దానికి కొనసాగింపుగా వస్తున్న 'డాన్ 3'లో భాగంగా కావాలని ఎవరికి మాత్రం ఉండదు? అది ఊహించుకుంటేనే చాలా ఉద్వేగంగా ఉంది. 'డాన్ 2'లో రోమా పాత్రలో ప్రియాంకా అద్భుతంగా నటించారు. మూడో భాగంలో ఆడిషన్ ఇచ్చే అవకాశం కోసం ఎదురు చూస్తున్నాను. యాక్షన్, డ్యాన్స్, కామెడీ ఉన్న సినిమాలో నటించాలనేది ఎప్పట్నుంచో నా కోరిక. వచ్చిన పాత్రను ఎంపిక చేసుకోవడం తప్ప అవకాశాలు మన చేతుల్లో ఉండవు. అలా జరిగితే.. కరణ్ జోహార్, ఫరాఖాన్‌లాంటి గొప్ప దర్శకులతో కలిసి పని చేస్తాను. ఆ అవకాశం లేకపోవడంతో ఒప్పుకున్న సినిమాల్లో



వందశాతం మనసు పెట్టి చేస్తున్నాను.


# మెగాస్టార్‌తో జర్నీ మొదలయ్యింది

### దర్శకుడు వశిష్ట వెల్లడి



చిరంజీవి కథానాయకుడిగా రూపొందుతున్న 157 వ చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'బింబిసార' ఫేం వశిష్ఠ ఫాంటసీ కథాంశంతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. యు.వి.క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్, విక్కీ ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా వదిలిన కాన్సెప్ట్ పోస్టర్‌కు చక్కని స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థతో పాటు దర్శకుడు వశిష్ఠ ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. 'మెగాస్టార్ట్.. మెగా మూవీ ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలుపెట్టాం. త్వరలోనే మీ అందరినీ సినిమాటిక్ అడ్వెంచర్‌లోకి తీసుకెళ్లబోతున్నాం' అని చిరంజీవితోపాటు, దర్శకుడు వశిష్ఠ, ఛోటా కె నాయుడు, వంశీ, విక్రమ్ కలిసి దిగిన ఫొటోను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. 'బింబిసార' చిత్రంతో భారీ విజయం అందుకుని దర్శకుడిగా నిరూపించుకుంచుకున్న వశిష్ఠకు రెండో సినిమా ఇది. ఈ చిత్రానికి ఛోటా కె నాయుడు కెమెరామెన్‌గా పని చేయనున్నారు.

# నిషాదగా సంయుక్త మీనన్




ఇండస్ట్రీలో నిలదొక్కుకోవాలంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలని పలువురు చెబుతుంటారు. అదృష్టం లేకపోతే అవకాశాలు సైతం గుమ్మం దగ్గరికి వచ్చి వెనక్కి వెళ్లిపోతాయట. అలా అదృష్టాన్ని అరచేతిలో పట్టుకొచ్చుకున్న బ్యూటీ సంయుక్త మీనన్. గతేడాది రిలీజైన భీమ్లానాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత పట్టిందల్లా బంగరమే అన్నట్లు ఆమె తెలుగులో చేసిన నాలుగు సినిమాలు బంపర్ హిట్లే. దాంతో ఈ అమ్మడుని టాలీవుడ్ గోల్డెన్ లెగ్ అంటూ వర్ణిస్తున్నారు. ప్రస్తుతం ఈ బ్యూటీ చేతిలో మూడు సినిమాలున్నాయి. అందులో డెవిల్ ఒకటి. కళ్యాణ్ రామ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు నవీన్ మేడారం దర్శకుడు. తాజాగా ఈ సినిమా నుంచి సంయుక్త మీనన్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. చేతిలో కొబ్బరి కాయ, పూలమాలతో ఉన్న బుట్టను పట్టుకుని దేవుడికి పూజా చేయడానికి వెళ్తున్నట్లు ఉన్న పోస్టర్‌ను రిలీజ్ చేశారు. పోస్టర్‌లో సంయుక్తం తెలుగు తనం ఉట్టి పడేలా.. చాలా అందంగా కనిపిస్తుంది. చుట్టు గోపురాలు, గంట, తెల్లటి పావురాలు.. ఇలా పోస్టర్ మంచి పాజిటీవ్ వైబ్‌ను క్రియేట్ చేస్తుంది. ఈ సినిమాలో సంయుక్త నిషాదగా కనిపించనుంది. పీరియాడిక్ బ్యాక్‌గ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో కళ్యాణ్ రామ్ బ్రిటీషర్‌లకు సీక్రెట్ ఏజెంట్‌గా పనిచేస్తుంటాడు. ఇప్పటికే రిలీజైన టీజర్ జనాల్లో మంచి క్యూరియాసిటీ క్రియేట్ చేసింది. దేశ ప్రజల మనోభావాలకు వ్యతిరేకంగా డెవిల్ ముసుగేసుకుని బ్రిటీషర్ల కోసం కళ్యాణ్‌రామ్ ఎందుకు పని చేశాడనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా తెరకెక్కినట్లు తెలుస్తుంది. లుక్స్ పరంగా కళ్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో చాలా బాగున్నాడు.

# పెకాపు మూవీ ట్రైలర్ విడుదల

కుటుంబ కథా నేపథ్యంలో సినిమాలు తీయడంలో శ్రీకాంత్ అడ్డాల దిట్ట. మహేష్, వెంకటేశ్‌లను పెట్టి 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' అనే క్లాస్సీ మల్టీస్టారర్ తీసి మాస్ ఆడియెన్స్‌తో చప్పట్లు కొట్టించుకున్న ఘనత శ్రీకాంత్ అడ్డాలకే చెందింది. అలాంటి దర్శకుడు రెండేళ్ల కిందట వెంకటేష్‌తో నారప్ప వంటి సినిమా తీసి మాస్ సబ్జెక్ట్‌ను కూడా డీల్ చేయడంలోనూ దిట్ట అని నిరూపించుకున్నాడు. పేరుకు రీమేక్ సినిమానే అయినా.. ఒరిజినల్ సోల్ మిస్సవ్వకుండా శ్రీకాంత్ తన టేకింగ్‌తో కథను నడిపిన తీరుకు ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఈ దర్శకుడు ప్రముఖ నిర్మాత మిర్యాల రవిందర్ రెడ్డిని హీరోగా పెట్టి పెద కాపు అనే ఓ అవుట్ అండ్ అవుట్ రా, రస్టిక్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా టైటిల్ పోస్టర్ నుంచి మొన్న రిలీజైన గ్లింప్స్ వరకు ప్రతీది అంతకంతకూ అంచనాలు పెంచుతూనే వచ్చాయి. ఓ సామాన్యుడు సంతకం అంటూ మేకర్స్ సినిమాను ప్రమోట్ చేస్తూ జనాల్లో ఎక్కడలేని అంచనాలు క్రియేట్ చేస్తున్నారు. తాజాగా మేకర్స్ ఈ సినిమా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. కులాల ఆదిపత్యాలు, రాజకీయాలు, వర్గ పోరాటాల చుట్టూ ఈ కథ జరగనున్నట్లు ట్రైలర్‌తో క్లియర్ కట్‌గా తెలిసిపోయింది. అగ్ర కులాల రాజకీయంతో బడుగు, దళిత వర్గాల జనాలు నిత్యం అణచివేతకు గురయ్యే ఓ గ్రామంలో.. ఆ రాజకీయ నాయుకలపై తిరగబడతాడు ఓ యువకుడు. ఆ తర్వాత ఏం జరిగింది. ఊర్లో అల్లర్లు, గొడవలు ఏ స్థాయికి వెళ్లాయి అన్న కాన్సెప్ట్‌తో సినిమా తెరకెక్కినట్లు ట్రైలర్ చూస్తే తెలుస్తుంది. చివరకి ఆ యువకుడి పోరాటం ఎంత వరకు సాగిందన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల చాలా సెన్సిటీవ్ సబ్జెక్ట్‌ను ఎంచుకున్నాడు. ఇప్పటికే సినిమా టైటిల్‌పై విమర్శలు ఓ రేంజ్‌లో వెల్లవడుతున్నాయి. ఇక ట్రైలర్‌తో వాటి జోరు ఇంకా పెరిగే చాన్స్ ఉంది. మరి ఎవరి మనోభావాలను నొప్పించకుండా శ్రీకాంత్ అడ్డాల ఈ సినిమా తీశాడో లేదో తెలియాలంటే సెప్టెంబర్ 28 వరకు వేచి చూడాల్సిందే. ట్రైలర్ మొత్తం రా,రస్టిక్‌గా సాగింది. మరీ ముఖ్యంగా విజువల్స్ చాలా ఇంటెన్స్‌గా అనిపించాయి. ఊర్లో రాజకీయాలు ఎలా ఉంటాయో కళ్లకు కట్టినట్లు చూపించాడు శ్రీకాంత్ అడ్డాల. అంతేకాకుండా ఈ సినిమాలో ఓ కీలకపాత్ర కూడా పోషించాడు. మిక్కీ జే మేయర్ బ్యాక్ గ్రైండ్ మ్యూజిక్ ట్రైలర్‌ను ఓ హైకి తీసుకెళ్లింది.గతంలోనూ ముకుందా సినిమాలో ఇలా రాజకీయ నేపథ్య కథను ఎంచుకున్నా.. దానిని చాలా సున్నితంగా, విమర్శలకు తావివ్వకుండా తెరకెక్కించాడు. కానీ పెదకాపు మాత్రం అలా అనిపించడం లేదు. టైటిల్ నుంచి ట్రైలర్ వరకు ప్రతీది విమర్శలకు దారి ఇచ్చేలా కనిపిస్తున్నాయి. ఇక స్కంద, చంద్రముఖి సీక్వెల్ సినిమాలతో పోటీ పడుతున్న ఈ సినిమ్గా ÷నైల్‌గా ఎలాంటి రిజల్ట్ రాబడుతుందో చూడాలి.







# లోకేశ్ కనగరాజ్‌తో తలైవా సినిమా

### పుష్కర కాలం తర్వాత జైలర్‌తో మాస్ కంబ్యాక్ ఇచ్చాడు సూపర్ స్టార్ రజనీ. హిట్టంటే మళ్లీ ఆషామాషీ



హిట్టు కాదు. విక్రమ్, పొన్నియన్ సెల్వన్ వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాలను పదిరోజుల్లోనే దాటేశాడు. ఒక్క తమిళంలోనే కాదు తనకు సాలిడ్ మార్కెట్ ఉన్న తెలుగులోనూ మాస్ కంబ్యాక్ ఇచ్చాడు. నిజానికి రజనీ సినిమాలు గతకొంత కాలంగా తెలుగులో కనీసం పబ్లిసిటీ ఖర్చులు ఖర్చులను కూడా వెనక్కి తీసుకురాలేక పోతున్నాయి. కానీ జైలర్ మాత్రం ఊహించని రేంజ్‌లో కలెక్షన్‌లు కొల్లగొట్టింది. ఏడు పదుల వయసులోనూ రూ.600 కోట్లకు పైగా కలెక్షన్‌లు సాధించి సూపర్ స్టార్ రేంజ్ అంటే ఇది అని విమర్శకులకు సమాధానం చెప్పాడు. ప్రస్తుతం రజనీ జై భీమ్ దర్శకుడు జ్ఞానావేల్ రాజాతో తన 170వ సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా ఇదే నెలలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇక ఈ సినిమా తర్వాత రజనీ.. లోకేష్ కనగరాజ్‌తో సినిమా చేయబోతున్నాడు. ఇప్పటికే వీటికి సంబంధించిన వార్తలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరల్ కూడా అయిపోయాయి. అంతే కాకుండా ఈ సినిమాలోని కాస్ట్ గురించి కూడా పలు లీకులు బయటపడ్డాయి. కాగా తాజాగా ఈ కాంబినేషన్‌పై అఫీషియల్ ప్రకటన వచ్చింది. రజనీ తన తదుపరి సినిమాను లోకేష్‌తో చేయబోతున్నట్లు సన్ పిక్చర్స్ సంస్థ ప్రకటించింది.జైలర్ వంటి ఇండస్ట్రీహిట్ తర్వాత కళానిధి మారన్ వెంటనే రజనీతో మరో సినిమా చేయడం విశేషం. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందించనున్నాడు. ప్రముఖ స్టంట్‌మాస్టర్స్ అన్బరివ్‌లు యాక్షన్ కొరియోగ్రాఫర్‌లుగా పనిచేయనున్నారు. ఇక ప్రస్తుతం లోకేష్ లియో పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. దసరా టార్గెట్‌గా రిలీజవుతున్న ఈ సినిమాకు తెలుగులో కూడా మంచి హైప్ ఉంది. ఇక ఈ సినిమా రిలీజవ్వగానే లోకేష్ రజనీ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయనున్నాడు. అన్నీ అనుకున్నట్ల జరిగితే వచ్చే ఏడాది ప్రథమార్థంలో ఈ సినిమా పట్టాలెక్కే చాన్స్ ఉంది.

# చైనా విమానం ఇంజిన్‌లో మంటలు

### క్యాబిన్‌లోకి పొగ.. తొమ్మిది మందికి గాయాలు



సింగపూర్, సెప్టెంబర్11 : చైనాకు చెందిన ఓ విమానానికి భారీ ప్రమాదం తప్పింది. 146 మంది ప్రయాణికులతో వెళ్తున్న విమానం ఇంజిన్?లో మంటలు చెలరేగాయి. వాటి పొగలు క్రమంగా క్యాబిన్‌లోకి వ్యాపించాయి. దీంతో సింగపూర్‌లోని చాంగి విమానాశ్రయంలో అత్యవసరంగా విమానాన్ని ల్యాండింగ్ చేశారు సిబ్బంది. అనంతరం ప్రయాణికులను కిందకు దింపారు. ఈ క్రమంలోనే తొమ్మిది మంది ప్రయాణికులకు గాయాలపాలయ్యారు. ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఘటన జరిగిన 320 నంబర్ గల విమానం.. చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్‌డూ నగరం నుంచి వచ్చింది. ప్రమాదాన్ని గమనించిన సిబ్బంది అత్యవరంగా విమానాన్ని ల్యాండ్ చేశారు. అనంతరం ప్రయాణికులు కిందకు దింపారు. ఉక్కిరిబిక్కిరి చేసే పొగ, హడావుడిగా ప్రయాణికులను కిందకు దింపే క్రమంలో 9 మందికి గాయాలయ్యాయి. "విమానం ఫార్వర్డ్ కార్గో హోల్డ్, మరుగుదొడ్డిలోకి పొగలు వ్యాపించాయి. దీంతో అత్యవసరంగా విమానాన్ని ల్యాండ్ చేశాం. ప్రయాణికులు ఆందోళన చెందకుండా ముందే వారిని హెచ్చరించాం." అని విమాన సిబ్బంది తెలిపారు. విమానం ల్యాండింగ్ అనంతరం మంటలు అర్పివేశారు సహాయక సిబ్బంది. మెకానికల్? సమస్య కారణంగానే ఈ ప్రమాదం తలెత్తినట్లు ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చారు చైనా అధికారులు. దీనిపై మరింత విచారణ జరుపుతామని వారు వెల్లడించారు. కొద్దిరోజుల క్రితం దుబాయ్ ఎయిర్‌లైన్‌కు చెందిన ఓ విమానాన్ని పక్షి ఢీకొట్టింది. దీంతో విమాన ఇంజిన్?లో మంటలు చెలరేగాయి. ఇంజిన్‌లో సమస్యను గుర్తించిన పైలట్లు.. కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం ఏటీసీ (ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్)కి సమాచారం ఇచ్చారు. అనంతరం ఏయిర్?పోర్టు సమీపంలోకి వచ్చిన విమానం.. మంటలతో కొద్ది సేపు గాల్లో చక్కర్లు కొట్టింది. విమానంలో మంటలు అంటుకున్నాయన్న సమాచారంతో త్రిభువన్ విమానాశ్రయం అప్రమత్తమైంది. ఫైర్?ఇంజిన్?లను స్పాట్?కు తరలించింది. అయితే, ఆ తర్వాత సమస్య పరిష్కారమైందని పైలట్లు తెలిపారు. అనంతరం మరో ఇంజిన్? సహాయంతో విమానం దుబాయ్‌లో సేఫ్ ల్యాండింగ్ అయింది. నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 160 మంది ప్రయాణికులతో ఫ్లైదుబాయ్ సంస్థకు చెందిన 576 (బోయింగ్ 737-800) విమానం.. దుబాయ్?కు బయలుదేరింది.

# వేములవాడ రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



వేములవాడ, సెప్టెంబర్11 : శ్రావణ మాసం కావడంతో తెలంగాణలోని పలు దేవాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వేములవాడ రాజన్న ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల వాహనాలతో వేములవాడలో భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. వాహనాలతో వేములవాడ నుంచి కరీంనగర్ , హైదరాబాద్ వెళ్లే మార్గాలు నిండిపోయాయి. సిరిసిల్ల నుంచి వేములవాడకు వచ్చే దారిలో ఎక్కడికక్కడ వాహనాలు స్టక్ అయిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అటు ఆలయంలో రాజన్న దర్శనానికి కూడా ఎక్కువ సమయం పడుతుంది. భక్తులక అధికారులు ఏర్పాట్లు చేశారు. మూలవాగు వంతెన పై వందలాది వాహనాలు ఆగి ఉన్నాయి. పోలీసులు ట్రాఫిక్ క్లియర్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వేములవాడలో రోడ్లు చిన్నగా ఉండడమే ట్రాఫిక్ జామ్ కారణమని భక్తులు చెబుతున్నారు. ప్రభుత్వం వేములవాడలో ఎలాంటి అభివృద్ధి చేయాలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గతంల సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు నెరవేరలేద న్నారు. అటు కొండగట్టులో కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. అంజన్న దర్శనం కోసం భక్తులు భారీగా తరలి వచ్చారు. వేములవాడ రాజన్న దర్శనం అనంతరం చాలా మంది భక్తులు కొండగట్టుకు వెళ్తున్నారు. అక్కడి నుంచి ధర్మపురి వెళ్లి గోదావరి స్నానాలు చేస్తున్నారు. వేములవాడ, కొండగట్టుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి కాకుండా.. ఉమ్మడి నిజామాబాద్, వరంగల్, మెదక్, హైదరాబాద్ నుంచి భక్తులు వస్తుంటారు. ఇటు కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం మల్లన్నను దర్శించుకోవడానికి భక్తులు భారీగా తరలి వచ్చారు. అటు యాదాద్రిలో కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు వచ్చారు. తెలంగాణలోని చాలా దేవాలయాల్లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. అటు తిరుమలలోనూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. శ్రీవారి సర్వదర్శనానికి 18 గంటల సమయం పడుతోంది. ఆదివారం స్వామివారిని 84,449 మంది భక్తులు దర్శించుకున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092,PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com